# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 70 | విశాఖపట్నం | 10-12-2025 బుధవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 70 | VISAKHAPATNAM | 10-12-2025 WEDNESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


# రెవెన్యూ శాఖపై చంద్రబాబు సమీక్ష

- ఫ్రీహోల్డ్ కింద ఉన్న 5.74 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పునఃపరిశీలన
- 2.77 కోట్ల కుల ధృవపత్రాలను ఆధార్‌తో అనుసంధానం
- గత ప్రభుత్వ నిర్ణయంపై ఆరా తీసిన చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించిన అసైన్డ్ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను క్షుణ్ణంగా పునః పరిశీలించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫ్రీహోల్డ్ విధానంతో పాటు 22ఏ (బి-ఫారం) రీసర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. ప్రభుత్వ పనితీరులో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రీవెన్స్‌ల పరిష్కార నివేదికను సీఎం ముందుంచారు. గతేడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు తమ శాఖకు మొత్తం 5,28,217 ఫిర్యాదులు అందాయని, వాటిలో ఇప్పటికే 4,55,189 పరిష్కరించామని అధికారులు సీఎంకు వివరించారు. మరో 73 వేల ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి పాలనా సంస్కరణలు, ఆటోమేషన్ ప్రక్రియల కారణంగా గ్రీవెన్స్‌ల పరిష్కారం గణనీయంగా వేగవంతమైందని అధికారులు పేర్కొన్నారు. భూముల రీసర్వే, 22ఏ జాబితాకు సంబంధించిన పురోగతిని అధికారులు చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని 6,693 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేసి, వివరాలను వెబ్ ల్యాండ్ 2.0 పోర్టల్‌లో నమోదు చేశామని తెలిపారు. రీసర్వేలో పొరపాట్లకు తావులేకుండా రికార్డుల అప్‌డేషన్ ప్రక్రియలు చేపట్టామని, ఇది భూ సంబంధిత సమస్యలను తగ్గించడానికి దోహదపడుతుందని వివరించారు. అదేవిధంగా, 22ఏ జాబితా నుంచి భూములను తొలగించాలని కోరుతూ జూన్ నుంచి ఇప్పటివరకు 6,846 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎక్స్-సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954కు ముందు అసైన్డ్ భూములు పొందిన వారి భూములను నిబంధనల ప్రకారం 22ఏ జాబితా నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పెంచేందుకు రాష్ట్రంలో 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలను ఆధార్‌తో అనుసంధానిస్తున్నట్లు అధికారులు చెప్పగా, సీఎం అభినందించారు. దీనివల్ల అనర్హులను గుర్తించడం సులభమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.10,169 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భూ రికార్డుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ప్రక్రియలను వేగవంతం చేయడం ద్వారా భూ సంబంధిత వివాదాలను తగ్గించి, పేదలకు వారి హక్కులు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనాన్ని, సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ సంస్కరణలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# అమెరికాలో లోకేశ్ పర్యటన

## ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ



**అమెరికా:** అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశమయ్యారు. అమరావతిలో డిజైన్ & ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరిస్తాం: అనిత



**అమరావతి, పతాకం న్యూస్:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు.

## రెండున్నర ఏళ్లల్లో.. రైతుల ప్లాట్లలో

# మౌలిక సదుపాయాలు : నారాయణ



**గుంటూరు, పతాకం న్యూస్:** రాజధాని రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. 11, 8 జోన్లలో మినహా రాజధాని అమ రావతి పరిధిలోని 29 గ్రామాలలో ప్లాట్లలో మౌలిక సదుపా యాలు, రోడ్లు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏడాదిలో ప్లాట్లలో మౌలిక సదుపాయాలు చాలా వరకు కల్పించడం జరుగుతుందని, రెండేళ్లన్నరలో రైతులకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయన్నారు. మంగళవారం మంత్రి రాజధానిలోని సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్ పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన పనులు, ప్లాట్లలో హద్దురాళ్లు ఏర్పాటు తదితర అంశాలను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ & సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామన్నారు. భూసమీకరణలో భూములిచ్చిన లంక, అసైన్డ్ రైతుల సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామన్నారు. 66 వేల ప్లాట్స్ లో 7 వేల ప్లాట్స్ మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్‌లు జరగాల్సి ఉందన్నారు. రోజుకు 30 నుంచి 60 మంది రైతులు రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారని చెప్పారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ప్లాట్లకు చెందిన కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు ఉన్నాయని అన్నారు.





2లో

ఇండిగోకు డీజీసీఏ షాక్? 5 శాతం విమానాల సంఖ్య తగ్గింపు!





7లో

కన్వీనర్ సీట్లలో కోత?


# ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు.

హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు.


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మొండి బాకీలు

కాకినాడ కేంద్రంగా పనిచేసే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాం కును మొండిబాకీలు వెన్నాడుతున్నాయి. మూడేళ్లకుపైగా రూ.980 కోట్ల రుణాలు వసూలవక ఎనపీఏలుగా మారాయి. వాస్త వానికి ఏదైనా బ్యాంకు రుణం మంజూరు చేయాలంటే అన్ని రకాల పత్రాలు తీసుకునే అప్పు మంజూరు చేస్తాయి. ఆనక వసూల వకపోతే ఆస్తులు వేలం వేసయినా డబ్బు రాబట్టుకుంటాయి. కానీ డీసీసీబీ రూటే వేరు. అన్నదాతలకు ఈ బ్యాంకు బ్రాంచల ద్వారా వ్యవసాయానికి సంబంధించి స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేస్తుంటుంది. అయితే అనేకమంది రైతులు తమ భూమి పత్రాలు చూపించి లక్షల్లో మాత్రమే డీసీసీబీ బ్రాంచల్లో రుణాలు తీసుకుంటారు. వీరి విష యంలో అధికారులు సవాలక్ష నిబంధనలు అమలుచేస్తారు. కానీ పలుకుబడి కలిగిన రాజకీయ నేతల విషయంలో మాత్రం వారు సూచించిన వ్యక్తుల విషయంలో పెద్దగా నిబంధనలు పాటించకుండా చూసీచూడన ట్టు వ్యవహరిస్తారు. ఇక్కడే డీసీసీబీ డబ్బు దొంగరుణాల ద్వారా బయట వ్యక్తుల పర మవుతోంది. ప్రధానంగా పలు బ్రాంచల్లో సిబ్బంది అక్రమార్కులతో చేతులు కలిపి బోగస్ రుణాలు జారీచేసి కోట్లకుకోట్లు గడచిన కొన్నేళ్లలో స్వాహా చేసేశారు. దొంగ పత్రాలు చూపించి, లేని భూములను రికార్డుల్లో చూపించి కోట్లకుకోట్లు రుణాలు మంజూరు చేసి తలాకొంచెం పంచుకు తినే శారు. ప్రధానంగా కిర్లంపూడి సొసైటీలో రూ. 104 కోట్ల అవినీతి ఈ ఏడాది బట్టబయలైం ది. రాజకీయ ప్రమేయంతో గత కొన్నేళ్లుగా మూలనపడ్డ విచారణను కూటమి ప్రభుత్వం రాగానే వేగం పుంజుకుంది. ఈ నేపథ్యంలో పెద్దాపురం డివిజనల్ సహకార అధికారి పద్మ విచారణ జరిపి ఈ ఏడాది జనవరిలో జిల్లా సహకార అధికారికి పూర్తిస్థాయి నివేదిక అం దించారు. ఇందులో సొసైటీ సీఈవోలు, మేనే జర్లు, సూపర్‌వైజర్లు అంతా కలిపి ఈ అవినీ తికి పాల్పడ్డారని నివేదికలో గుర్తించారు. అలా గే ఏలేశ్వరం సొసైటీ పరిధిలోను ఇలాగే బోగస్ రుణాలు మంజూరు చేశారు. బ్యాంకు కాగి తాలపై ఉన్న రుణం తీసుకున్న వ్యక్తుల పేర్ల ఆచూకీ కూడా కనిపించడం లేదు. ఇలా ఎక్క డికక్కడ బ్యాంకు డబ్బును అక్రమార్కులు కాజే శారు. డీసీసీబీ బ్రాంచల్లో రికార్డులు కంప్యూ టరీకరణ కాకపోవడాన్ని అడ్డంపెట్టుకుని వైసీపీ గత అయిదేళ్ల పాలనలో అడ్డగోలుగా మింగే శారు. మరో మూడు నెలల్లో ప్రస్తుత ఆర్థిక సం వత్సరం ముగియనున్న నేపథ్యంలో మొండిబా కీల లెక్కలు తేల్చడానికి కసరత్తు ప్రారభించిన అధికారులు ఈనెల 3 నాటికి ఉమ్మడి జిల్లాలో బ్రాంచల వారీగా మొండిబాకీలు లెక్కలు తేల్చ గా కళ్లుబైర్లు కమ్మే అంకెలు తేలాయి. ఉమ్మడి జిల్లాలోని 53 డీసీసీబీ బ్రాంచల్లో కలిపి ఎనపీ ఏ బాకీలు రూ.980.72 కోట్లు తేల్చారు. ఇందు లో అత్యధికంగా ప్రత్తిపాడు బ్రాంచలో రూ.332 కోట్లు బాకీ తేలింది. ఇవన్నీ మూడు నుంచి ఐదేళ్ల మధ్య ఇచ్చిన బాకీలే ఉన్నట్టు గుర్తిం చారు. వాస్తవానికి రూ.332 కోట్ల బాకీలకు సం బంధించి రుణం తీసుకున్న వ్యక్తులు డబ్బుల క్రమం తప్పకుండా చెల్లించకపోతే అధికారులు అప్రమత్తం కావాలి. తక్షణం రుణ వసూలుకు సంబంధించి ఆస్తుల వేలం వరకు వెళ్లాలి. కానీ ఇదేదీ జరగలేదు. అలాగే ఏలేశ్వరం బ్రాంచలో రూ.173 కోట్లు మొండి బాకీగా తేలింది. దీనిపై విచారణకు అడుగులు పడగా, తదుపరి విచా రణ లేకుండా కొందరు అడ్డుకున్నారు. ఈ బాకీ ల్లో 80 శాతానికిపైగా బోగస్ రుణాలే. జగ్గం పేట బ్రాంచలో రూ.72కోట్లు, అన్నవరం రూ. 45.53 కోట్లు, గోకవరం రూ.18కోట్లు, మండపేట రూ.12.29 కోట్లు చొప్పున పేరుకుపోయాయి. ఇవన్నీ దాదాపుగా గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసినవే ఉన్నాయి. సాధారణంగా నిజమైన రైతులు రుణాలు తీసుకుంటే ఎంత కష్టమైనా తిరిగి చెల్లిస్తారు. ఎన్నేళ్లయినా వసూ లవడం లేదంటేనే తిరకాసు ఉన్నట్టు. మరోపక్క మొండిబాకీలు ఆలమూరు బ్రాంచలో రూ.3.74 కోట్లు, అల్లవరం రూ.2.24 కోట్లు, అమలాపురం రూ.2.91 కోట్లు, అంబాజీపేట రూ.1.38 కోట్లు, అన్నవరం రూ.45.53 కోట్లు, ఆత్రేయపురం రూ. 6.86 కోట్లు, దానవాయిపేట రూ.4.78 కోట్లు, ద్రాక్షారామ రూ.7.89 కోట్లు, గండేపల్లి రూ. 22.56 కోట్లు, గోకవరం రూ.18.91కోట్లు, గొల్లపా లెం రూ.6.23 కోట్లు, కె.గంగవరం రూ.2.59 కోట్లు, కడియం రూ.2.94 కోట్లు, కరప రూ. 3.01 కోట్లు, కాట్రేనికోన రూ.6.70 కోట్లు, కోరు కొండ రూ.8.74కోట్లు, మలికిపురం రూ.2.66 కోట్లు, మామిడికుదురు రూ.2.81 కోట్లు, మం డపేట రూ.12.29 కోట్లు, ముమ్మిడివరం రూ. 4.96కోట్లు, నాగమల్లితోట రూ.3.94కోట్లు, పి. గన్నవరం రూ.3.13కోట్లు, పెద్దాపురం రూ. 43.97 కోట్లు, పిఠాపురం రూ.23.32 కోట్లు, రఘుదేవపురం రూ.37.97 కోట్లు, రాజమహేంద్రవరం రూ.6.48కోట్లు, రాజానగరం రూ.11. 27 కోట్లు, రంపచోడవరం రూ.16.14 కోట్లు, రంగంపేట రూ.10.98 కోట్లు, రాయవరం రూ.11.40కోట్లు, సామర్లకోట రూ.5.18 కోట్లు, తుని రూ.16.18కోట్లు, యు.కొత్తపల్లి రూ.9.95 కోట్లు మొండిబాకీలుగా తేల్చారు. వీటి వసూ లుకు తాజాగా 9బృందాలను ఏర్పాటుచేశారు.

## రాయ్‌పూర్-విశాఖ కారిడార్... 12 గంటల ప్రయాణం ఇక 5 గంటల్లోనే!



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రాయ్‌పూర్-విశాఖపట్నం మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ, మూడు రాష్ట్రాల వాణిజ్య రూపురేఖలను మార్చేలా నిర్మిస్తున్న ఎకనామిక్ కారిడార్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే, 12 గంటల ప్రయాణ సమయం కేవలం 5 గంటలకు తగ్గనుంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా సాగే ఈ ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే.. వాణిజ్య, పారిశ్రామిక వర్గాలతో పాటు సామాన్యులు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. మొత్తం రూ. 16,482 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ 465 కిలోమీటర్ల కారిడార్‌ను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి-26 మార్గంలో 597 కిలోమీటర్ల దూరం ఉండగా, ఈ కొత్త మార్గం ద్వారా 132 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఇది ఇంధన ఆదాతో పాటు రవాణా ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది. ఈ కారిడార్‌తో ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని పరిశ్రమలు నేరుగా విశాఖపట్నం పోర్టుకు, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధానమవుతాయి. ఫలితంగా ఎగుమతులు వేగవంతమై, లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుంది. ఈ ప్రాజెక్టు స్థానిక రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పులు తెస్తోంది. "గతంలో మా భూమి ఎకరం రూ. 15 లక్షలు పలికేది. ఈ హైవే పనులు మొదలయ్యాక దాని విలువ రూ. 1.5 కోట్లకు చేరింది. ఇక్కడి రైతులంతా చాలా సంతోషంగా ఉన్నారు" అని ఓ రైతు ఆనందం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా జామి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే మరో రైతు మాట్లాడుతూ.. "హైవే కోసం 1.10 ఎకరాల భూమి ఇచ్చాను. నాకు మంచి పరిహారం అందింది. మిగిలిన భూమి విలువ కూడా గణనీయంగా పెరిగింది" అని తెలిపారు.ట్రక్కు యజమాని విశాల్ మాట్లాడుతూ.. "గతంలో రాయ్‌పూర్ నుంచి విశాఖకు వెళ్లాలంటే ఒకటిన్నర రోజులు పట్టేది. ఇప్పుడు పగలు బయలుదేరితే రాత్రికే గమ్యం చేరుకోవచ్చు. డీజిల్ ఖర్చు, వాహనాల నిర్వహణ భారం తగ్గుతుంది" అని వివరించారు. ఈ కారిడార్ ద్వారా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఏపీలోని మారుమూల, గిరిజన ప్రాంతాలైన కంకేర్, కోరాపుట్, అరకు, రామభద్రపురం వంటి ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగనుంది.

## ఇండిగోకు డీజీసీఏ షాక్? 5 శాతం విమానాల సంఖ్య తగ్గింపు!





**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** భారత దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్ లైన్స్. 20 సంవత్సరాల చరిత్రలో ఇండిగో మంచి పేరు సంపాదించినా.. డిసెంబర్ 2 నుంచి తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటోంది. ఎక్కువ సంఖ్యలో విమాన షెడ్యూల్స్ కారణంగా సకాలంలో సేవలు అందించలేక ఇబ్బందులు పడుతుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇండిగో వింటర్ షెడ్యూల్ లో కొన్ని విమాన స్లాట్స్ ని తగ్గించి.. వాటి ప్లేస్ లో ఇతర ఎయిర్ లైన్స్ ని కేటాయిస్తున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ( ఇండిగోకి షాక్ ఇచ్చింది. ఇండిగో విమాన షెడ్యూల్ ను 5 శాతం తగ్గించినట్లు ప్రకటించింది. ఇండిగో రోజుకు దాదాపు 2,200 దేశీయ, అంతర్జాతీయ విమానాలను నడుపుతుంది. డీజీసీఏ ఉత్తర్వుల ప్రకారం రోజుకు 110 విమానాల సర్వీస్ తగ్గించినట్లవుతుంది. బుధవారం సాయంత్రం వరకు సవరించిన షెడ్యూల్‌ని డీజీసీఏకి సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల ఇండిగోలో ఏర్పడిన సంక్షేమం దృష్ట్యా మంగళవారం నాడు రాజీవ్ భవన్ లో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో తీసుకుంటున్న నిర్ణయాలు.. రీఫండ్, కస్టమర్ కేర్ ఇతర అంశాలపై చర్చించారు. భవిష్యత్ లో ఇలాంటి సంక్షోభం పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కేంద్ర పౌర విమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే. చెప్పిన కొన్ని రోజులకే.. డీజీసీఏ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తానికి ఇండిగో విమానాల సంఖ్యను 5 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే పది మంది అధికారులను వివిధ విమానాశ్రయాల్లో పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేశారు. వారు రెండు మూడు రోజులు అక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షించనున్నారు. ప్రయాణికులను ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పరిస్థితులను చక్కబెట్టాలని మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

## ఏపీ బీసీ మహా సదస్సు విజయవంతం చేయండి

**నర్సీపట్నం, పతాకం న్యూస్:** బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరగబోతున్న ఏపీ బీసీ మహా సదస్సు ఘన విజయవంతం చేయాలనీ నర్సీపట్నం నియోజకవర్గ బీసీవై ఇంచార్జ్ జోగ చంద్రమౌళి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ శక్తిగా బీసీల సమైక్యతను నిర్మించే దిశగా ఈ సదస్సు ఒక కీలక అడుగు అవుతుందని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘాల అధ్యక్షులు, బీసీ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరు ఈ మహాసదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. విజయవాడలోని హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ లో 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ మహాసభ అంగరంగ వైభవంగా జరగనుందని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ పెద్దలు, యువ నాయకులు, కార్యకర్తలు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని జోగ చంద్రమౌళి యాదవ్ కోరారు.

## అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు. వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు. ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

## జాతీయ రహదారిపై వరి ధాన్యం ఆరబెట్టే రైతులకు పోలీసుల హెచ్చరిక



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని వరిదాన్యం జాతీయ రహదారి పై ఆరబెట్టే రైతులకు జడ్డంగి ఎస్సై హెచ్చరికలు జారీ చేశారు. జాతీయ రహదారిపై దాన్యం ఆరబెట్టడం రహదారి నియమాల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, ఇటువంటి చర్యలు చేయడం వలన రహదారి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి రహదారిపై దాన్యం ఆరబెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జడ్డంగి ఎస్సై చినబాబు స్పష్టం చేశారు. రైతులు రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని రూల్స్ ప్రకారం వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 30 మంది పిల్లలు ఉన్న పాఠశాల లేని జోగంపేట గ్రామం.. పట్టించుకోని అధికారులు



**కొయ్యూరు, పతాకం న్యూస్ :** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, రాజేంద్రపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న జోగంపేట గ్రామంలో సుమారు 30 మంది బడి ఈడు పిల్లలు పాఠశాల సౌకర్యం లేక బడికి దూరంగా ఉన్నారు.గ్రామానికి సమీపంలో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు దగ్గరలోని సోలబు గ్రామంలో ఉన్న పాఠశాలకు రాను, పోను రోజూ 6 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోంది.దీంతో చిన్నారులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.వర్షాకాలంలో అయితే గెడ్డలు, పొంగి ప్రవాహించడం వలన పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని,ఈ కారణంగా పిల్లలను బడికి పంపడం భయంగా ఉందని, పాఠశాల లేని కారణంగా గ్రామంలోని పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారని తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేశారు.గ్రామ పెద్ద గెమ్మెలి కామేశ్వరరావు మాట్లాడుతూ సోలాబు గ్రామ పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,మా గ్రామంలోనే ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తే 30 మంది పిల్లలకు విద్య అందుతుంది" గత సంవత్సరం ఉపాధ్యాయుడిని పంపించి మా గ్రామంలో ఆరు నెలలు పాఠశాలను నడిపించారాని,అప్పుడు మా గ్రామానికి చెందిన 30 మంది పిల్లలు క్రమశిక్షణతో తరగతులకు వెళ్ళేవారని,కానీ కూటమి ప్రభుత్వం గిరిజనులమైన మాపై చిన్న చూపు చూస్తుందని అన్నారు.ఈ విషయంపై విద్యాశాఖకు గ్రామస్తులు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం వెలువడలేదని వారు తెలిపారు.మండల కేంద్రం నుంచి గ్రామానికి దాదాపు 9 కిలోమీటర్ల ఉండిన కనీసం మా గ్రామానికి ప్రాథమిక పాఠశాల లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని అన్నారు.గ్రామస్థుల సమస్యను గుర్తించిన కొయ్యూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంతల రంగరావు మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి జోగంపేట గ్రామంలో పాఠశాల ఏర్పాటుచేయాలని, పిల్లల భవిష్యత్తు కాపాడాలని గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# స్క్రబ్ టైపస్ వ్యాధిపై అందరూ అప్రమత్తంగా ఉండాలి



**అనకాపల్లి, పతాకం న్యూస్:** ప్రజలను వణుకిస్తున్న స్క్రబ్ టైపస్ వ్యాధి పై అధికారులు, ప్రజలందరు అప్రమత్తం గా ఉండాలని గవరవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యరాలు భారతి సూచించారు. మంగళవారం మండల కేంద్రం చోడవరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో వైద్య సిబ్బంది, పలు శాఖల అధికారులకు స్క్రబ్ టైపస్ వ్యాధి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వైద్యరాలు భారతి మాట్లాడుతూ ప్రజలను వణుకిస్తున్నటువంటి స్క్రబ్ టైపస్ వ్యాధి పై అధికారులు, ప్రజలందరు అప్రమత్తం గా ఉండాలని స్క్రబ్ టైపస్ అనే వ్యాధి గురించి పలు పత్రికల్లో, సోషల్ మీడియా లో కూడా ఈ వ్యాధి తీవ్ర పై ప్రచురణ లు వెలువడుతున్న సందర్భంలో ప్రజలు అందరు ఈ వ్యాధి పై అవగాహన పెంచుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇటీవల దేవరపల్లిలో కూడా ఒక స్క్రబ్ టైపస్ వ్యాధిగ్రస్తుడిని గుర్తించడం జరిగిందని ఈ క్రిమి ఒక పేడపురుగులాగా ఉంటుందని ఈ పురుగు కుట్టడం వలన శరీరం లో కుట్టిన ప్రాంతంలో నల్లగా మచ్చ గా తయారయ్యి జ్వరము, తలనొప్పి వస్తుందన్నారు. ఈ వ్యాధి మందులు వేసుకున్నప్పటికీ కూడా తగ్గకపోవడం వలన అశ్రద్ధ చేసినట్లయితే ఊపిరితిత్తుల్లో ఆయాసము, నిమోనియా లాంటి వ్యాధులకు దారి తీసి మరణానికి కూడా దారి తీయవచ్చునని తెలిపారు. అయితే ఎలీషా పరీక్ష ద్వారా మాత్రమే సులువుగా ఈ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చునని ఈ వ్యాధి సోకిన వాళ్ళకి సంబంధిత మందులలో ముఖ్యంగా టెట్రాసైక్లిన్ అనే ఒక మందులను ఇవ్వడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా అదుపు చేయవచ్చునని మరి ముఖ్యంగా ఈ వ్యాధిలో మరణాల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఈ వ్యాధి పట్ల ప్రజలు అందరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో చోడవరం ఎంపీడీఓ, మండల విద్యాశాఖ అధికారి సింహాచలం, సచివాలయ, పంచాయతీ సెక్రెటరీలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగనవాడి వర్కర్స్, అందరూ కూడా ఈ వ్యాధి పై అవగాహన కల్పించుకొని వారివారి గ్రామాలు, ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఎంపీడీఓ శాంతరావు, ఏంఈఓ సింహాచలం, గ్రామ, వార్డ్ సచివాలయ అధికారి అధికారి సత్యనారాణ, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# చలికి వణుకుతున్న మన్యం.. అరకులో 3.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



**అరకు, పతాకం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే వణికిపోతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా కనిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో కనిష్ఠ ఉష్ణోగ్రత 3.6 డిగ్రీలుగా నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యల్పం కావడం గమనార్హం. గత నెల 18న జి.మాడుగులలో కనిష్ఠ ఉష్ణోగ్రత 4.6 డిగ్రీలుగా నమోదైంది. పార్వతీపురం మన్యం, అనకాపల్లి, విజయనగరం, శ్రీసత్యసాయి, శ్రీకాకుళం, కర్నూలు, అన్నమయ్య, చిత్తూరు, కాకినాడ, ఎన్టీఆర్, నంద్యాల, ఏలూరు, అనంతపురం జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల లోపే. ఏజెన్సీ ప్రాంతాల్లో పొగ మంచు కురుస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉత్తరాది నుంచి వచ్చే చలిగాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. అరకు : 3.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, దుబ్రిగూడ : 3.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, జి. మాడుగుల : 3.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, హుకుంపేట : 4.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, ముంచంగిపుట్టు : 4.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, పాడేరు : 4.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, పెదబయలు : 6.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత. పరిసర ప్రాంతాలన్నీ మంచు కప్పేసింది. పచ్చని చెట్లు సహా ఆకాశమెంతా పొగ మంచులో చూపరులను ఆకట్టుకుంది. ఉదయం పది గంటలైనా మంచు వీడలేదు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఏజెన్సీ అంతా మంచు దుప్పటి కప్పుకున్నట్లుగా మారింది. ఒకవైపు ఎముకలు కొరికే చలి భయపెడుతుంటే, మరోవైపు కనువిందు చేసే ప్రకృతి అందాలు పర్యాటకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తున్నాయి. ఇటువంటి అద్భుతమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నారు. ఉదయం వేళ ఈ మంచు అందాలు ప్రకృతి ప్రేమికులకు మంచి అనుభూతిని ఇస్తున్నాయి. పొగమంచు అరకులోని ఘాట్ రోడ్డు అంతటా వ్యాపించి ఆహ్లాద కరమైన వాతావరణం సంతరించుకుంది. దీంతో అటవీ ప్రాంతంతో సహా ఘాట్ రోడ్డు పూర్తిగా మంచుతో నిండిపోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు లైట్ల వెలుతురులో జాగ్రత్తగా తమ రాకపోకలను సాగించారు. ఉష్ణోగ్రతలు బాగా తగ్గి చలితీవ్రత బాగా పెరగడంతో కొద్దిమంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# అధ్వానంగా ఎలమంచిలి- గాజువాక ప్రధాన రహదారి



**ఎలమంచిలి, పతాకం న్యూస్:** ఎలమంచిలి- గాజువాక ప్రధాన రహదారిలో స్థానిక ఊటగెడ్డ జంక్షన్ నుంచి బంగ్లా జంక్షన్ వరకు రోడ్డు పలుచోట్ల అధ్వానంగా తయారైంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారిలో పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వీటి వల్ల వాహనాలు పాడైపోవడమే కాకుండా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణించే సమయం అధికం అవుతున్నది. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి ఏడాది కాకముందే పరిస్థితి మళ్లీ మొదటి రావడంపై (గోతులు ఏర్పడడం) వాహనచోదకులు మండిపడుతున్నారు. సింహాద్రి ఎన్టీపీసీ, అచ్యుతాపురం సెజ్, ఫార్మాసిటీకి చెందిన కార్మికులు, ఉద్యోగులు, మండలంలోని పలు గ్రామాల ప్రజలతోపాటు గాజువాక, విశాఖపట్నం, ఎలమంచిలి, తదితర ప్రాంతాలకు చెందిన వారు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. పలుచోట్ల గోతులు ఏర్పడడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతుల వద్ద ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా.. ప్రమాదానికి గురికాక తప్పదని అంటున్నారు. రాత్రిపూట దగ్గరకు వచ్చే వరకు గోతులు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. పరిమితికి మించి బొగ్గు లోడుతో ప్రయాణిస్తున్న లారీలు గోతుల వద్ద అదుపుతప్పి బోల్తా పడిన సందర్భాలు ఎన్నో వున్నాయని స్థానికులు అంటున్నారు. వర్షాకాలం ముగిసినందున ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారిపై గోతులు పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

# గాజువాక నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇంచార్జ్‌కు అభినందనలు



**కూర్మన్నపాలెం, గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు సీనియర్ నాయకులు దుగ్గపు దానప్పలు జిల్లా వైసిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు . గాజువాక ఇన్చార్జి దేవన్ మాట్లాడుతూ సీనియర్ నాయకులకు త్వరలోనే కొంతమందికి మరిన్ని పదవులు రానున్నాయని, వార్డు లో పార్టీని బలోపేతం చేసి రానున్న కార్పొరేషన్ ఎలక్షన్లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలని కోరారు. వార్డు లో సీనియర్ నాయకులకు వివిధ పదవులు కాక మరి కొంతమందికి మరిన్ని పదవులు వస్తాయి కాబట్టి వారు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారికి ఉన్నత స్థానంలో నిలబెడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కొత్తగా నియమితులైన దానప్పలు మాట్లాడుతూ నన్ను గుర్తించి ఈ పదవిని ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి కష్టపడి పనిచేస్తానన్నారు. కణితి గ్రామ దేవత కమిటీ చైర్మన్ మరియు 86 వ వార్డు పరిశీలకులు వార్డ్ అధ్యక్షులు బొడ్డ గోవింద, ప్రగడ శ్రీనివాస్, 76వ వార్డు పరిశీలకులు ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, బొడ్డ సన్యాసిరావు, గాలి ఆనంద్, ప్రగడ శంకర్రావు, పూడి శ్రీనివాసరావు, గున్న రామారావు, దాకా సత్తిబాబు,ముద్దపు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**అరకులోయ, పతాకం న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ప్రథమ సంవత్సరంలో చేరిన జూనియర్ విద్యార్థులను సీనియర్స్ చేత ఆహ్వానించబడడం అనే సత్సంప్రదాయాన్ని మన విద్యార్థులు చాలా చక్కగా పాటిస్తున్నారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశ్వసిస్తున్నాను" అని ఆకాంక్షించారు.ప్రత్యేక అతిథిగా హాజరైన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. చలపతిరావు మాట్లాడుతూ, "సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అన్నదమ్ముల బంధంతో సహాయ సహకారాలు అందించి, సోదర భావంతో మెలగాలి" అని సూచించారు.సిపిడిసి సభ్యులు సి.రామరాజు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదిగి, వారి కలలను నెరవేర్చే విధంగా కృషి చేయాలి" అని ఉద్బోధించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

## 32వ వార్డు కార్పొరేటర్ నాగరాజు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** 32, 34వ వార్డులకు చెందిన చలవతోట ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందిన ఫిర్యాదుపై స్పందించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు సంబంధిత అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడంతో సమస్యను పూర్తిగా పరిష్కరించారు.ప్రజల సంక్షేమమే నాలక్ష్యం అని నాగరాజు అన్నారు

# కాఫీ రైతులను మరింతగా ప్రోత్సహించేందుకు 'కాఫీ రైతు బజార్లు': కలెక్టర్ దినేశ్‌కుమార్



**పాడేరు, పతాకం న్యూస్:** మన్యంలో కాఫీ రైతులను మరింతగా ప్రోత్సహించేందుకు 'కాఫీ రైతు బజార్'లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అన్నారు. మన్యంలో కాఫీ మార్కెటింగ్, నాణ్యతపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన్యం కాఫీకి అరకు కాఫీగా ప్రపంచ స్థాయిలో చక్కని గుర్తింపు ఉందన్నారు. ఈ గుర్తింపుపై ఎటువంటి మచ్చపడకుండా కాఫీ క్రయవిక్రయాలు జరగాలని, నాణ్యత సైతం మరింతగా పెరగాలన్నారు. కాఫీ ఫల్పింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేసుకునే రైతులకు 30 శాతం రాయితీపై అవసరమైన యంత్ర పరికరాలను అందిస్తామన్నారు. జి.మాడుగుల, జీకేవీధి ప్రాంతాల్లో కాఫీ పల్పింగ్ యూనిట్‌లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో శ్రీపూజను ఆదేశించారు. గిరిజన రైతులను ప్రోత్సాహించేందుకు చింతపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. మన్యంలోని గిరిజన రైతుల నుంచి కాఫీ గింజలను కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాలకు రవాణా చేసే వారు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ పొందాలని కలెక్టర్ దినేశ్‌కుమార్ సూచించారు. కాఫీ విక్రయాల్లో దళారుల బెడదను అరికకట్టేందుకు కృషి చేస్తున్నామని, ట్రేడర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఇందుకు సహకరించాలన్నారు. కాఫీ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని, అంతర్జాతీయ స్థాయిలోనే నాణ్యమైన కాఫీని ఉత్పత్తి చేయాలన్నారు. కాఫీ కొనుగోలు చేస్తున్న వారందరితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తామని, దాని ద్వారా క్రయవిక్రయాలు, మార్కెట్ ధరలు, ఇతర అంశాలను సమన్వయం చేసుకుంటామని చెప్పారు. కాఫీ కొనుగోలులో మోసాలకు ఆస్కారం లేకుండా ఐటీడీఏ, జీసీసీ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. లైసెన్స్ లేకుండా కాఫీ గింజలు కొనుగోలు, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కాఫీ విభాగం, ఉద్యావన శాఖ మంజూరు చేసిన ట్రేడ్ లైసెన్స్‌లను పలువురు వర్తకులు, రైతుఉత్పత్తిదారు సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ, జిల్లా ఉద్యానవనాధికారి కె.బాలకర్ణ, కాఫీ ఏడీ ఎల్.బొంజుబాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు, రైతు సాధికారత సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎల్.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలు



**అరకులోయ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని అరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారము ఘనంగా నిర్వహించడం జరిగింది. అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ భారతి రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.వైఎస్సార్‌సిపి శ్రేణులు వైయస్ భారతమ్మ జన్మదిన వేడుకల సందర్భంగా, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్లకు 010 పద్దు కింద జీతాలు, పెన్షన్లు అందజేయాలని అభ్యర్థన



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్లకు 010 పద్దు కింద జీతాలు, పెన్షన్లు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర తే దే పా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుకు జిల్లా గ్రంథాలయ సంస్థల పింఛను దారులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. మల్లేశ్వరరావు, కోశాధికారి కాకి అప్పారావు మంగళవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు. కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులకు, పెన్షనర్లకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద జీతాలు పెన్షన్లు ఇస్తున్నారని, ఇటీవల ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్ తగ్గించడం వల్ల ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల జీతాలు పెన్షన్లు అందుకోలేని పరిస్థితి ఏర్పడిందని మల్లేశ్వరరావు తన వినపత్రంలో వివరించారు. 010పద్దు కింద జీతాలు, పెన్షన్లు ఇప్పించినట్లయితే గ్రంథాలయాల అభివృద్ధికి ఆటంకం ఉండదని, ప్రభుత్వానికి ఆదనపు ఖర్చు కూడా ఉండదన్నారు. కాబట్టి 010 పద్దును జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్స్ కు వర్తింపజేయాలని మల్లేశ్వరరావు కోరారు. ఇప్పటికే ఈ శాఖా మాత్యులు నారా లోకేష్ ఈ ప్రభుత్వం నుంచి మంచి జరుగుతుందని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పై విషయాలన్నీ సంబంధిత మంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల 12న విశాఖ లో నిర్వహించే రాష్ట్ర సదస్సు కు హాజరు కావాలని కోరినట్లు తెలిపారు.

# భీముడుపాకలు గ్రామంలో నూతన దైవమందిరము ప్రారంభం.. క్రీస్తు జన్మదిన వేడుకల సందడి




**అడ్డతీగల, పతాకం న్యూస్ :** అడ్డతీగల మండల భీముడుపాకలు గ్రామంలో నూతన మందిరము ప్రారంభం మరియు లోక రక్షకుడు పాప విమోచకుడు కరుణామయుడు శాంతి ప్రదాత ఏసుక్రీస్తు ప్రభువు జన్మదిన వేడుకలు ఘనంగా పురస్కరించుకుంటున్న ఏసుక్రీస్తు ప్రభువు భక్తులు ముఖ్య సంఘ కాపరులు స్థానిక దైవ సేవకులు తేజ పాల్, వారిని సహరించిన కుటుంబ సభ్యులు, పాస్టర్స్ పీటర్ యుసివిసి మినిస్ట్రీస్ కాకినాడ, బెన్నీ సిలవదార మినిస్ట్రీస్ తాడేపల్లిగూడెం, స్టీఫెన్, ఇశ్రాయేలు, సువర్ణ రాజు, సంఘ విశ్వాసులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు.

# ధాన్యం రైతులను దోచేస్తున్నారు

**కానరాని కస్టోడియన్ అధికారులు.. ఆందోళనలో అన్నదాతలు**



**డెంకాడ, బొబ్బిలి, జామి, పతాకం న్యూస్:** ఈ ఏడాది కూడా ధాన్యం రైతులను మిల్లర్లు దోచుకుంటున్నారు. మిల్లర్లు ఆగడాలు అరికట్టే విధంగా రైతులకు, మిల్లర్లకు సంబంధం లేకుండా చేసి పండించిన ప్రతి ధాన్యపు గింజా కొంటామని, రైతులు మిల్లర్లకు అదనంగా ఒక్క కేజీ కూడా ఇవ్వాల్సిన పని లేదని ప్రభుత్వ పెద్దలతోపాటు అధికారులు చెప్పినా, ఆచరణలో అదనపు ధాన్యం బెడద వెంటాడుతోంది. కస్టోడియన్ అధికారులే దగ్గరుండి చూసుకోవాలని ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో వారి జాడ కనిపించడం లేదు. ఫలితంగా మిల్లర్లు రైతులతో బేరసారాలు పెట్టి, క్వింటాలుకు ఐదు నుంచి పది కిలోలు అదనపు ధాన్యాన్ని గుంజుతున్నారు. తాజాగా జరిగిన డిఆర్‌సిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రే ఈ విషయమై ప్రస్తావించడం గమనార్హం. ఎవరైనా అదనపు ధాన్యం తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా పరిస్థితి యథాతథంగానే ఉంది. విజయనగరం జిల్లాలో ఈ ఏడాది సుమారు 2.80 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అదే స్థాయిలో పంట పండింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాదైనా కొనుగోలు దోపిడీ ఆగుతుందని భావించిన రైతులకు ఆడియాశలే మిగిలాయి. రైతు సేవా కేంద్రాల్లో ట్రక్ షీట్ జనరేట్ అయ్యాక, ఎఫ్‌టిఒ (రవాణాకు అనుమతి) తీసుకొని మిల్లుకు వెళితే, అక్కడ ధాన్యం దించి, ఎకనాలెడ్జ్‌మెంట్ చేస్తే 24 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు పడాలి. ఈ వ్యవహారమంతా మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారిలే దగ్గరుండి చూసుకోవాలి. కానీ, జిల్లాలో ఎక్కడా కస్టోడియన్ అధికారులు కానరావడం లేదు. జామి మండలంలో 15 వేల టన్నులు కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు దాదాపు 1800 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. కస్టోడియన్ అధికారులు ఎక్కడా కానరావడం లేదని రైతులు వాపోతున్నారు. జామి గ్రామానికి చెందిన చలుమూరి మహేష్ అనే రైతు 60 మెట్రిక్ టన్ను ధాన్యాన్ని గంట్యాడ మండలం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర మోడరన్ రైస్‌మిల్లుకు తీసుకెళ్లి మూడు రోజులు కావస్తున్నా నేటికీ మిల్లర్లు ఎకనాలెడ్జ్ చేయలేదు. రైతును మిల్లు యజమానితో మాట్లాడుకోవాలని ఒత్తిడి తెస్తున్న పరిస్థితి. ఈ విషయమై జామి సిఎస్‌డిటి మూర్తి మాట్లాడుతూ జిల్లాలో మిల్లుల వద్ద సాంకేతిక లోపం కారణంగా, ఎకనాలెడ్జ్ చేయడంలో కొంత జాప్యం జరుగుతోందని, అయినప్పటికీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గంలో మిల్లర్లు ధాన్యం రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. ధాన్యం మిల్లింగ్ చేస్తే బియ్యం ముక్కలు అవుతున్నాయని సాకుగా చూపి ఈ చర్యకు పాల్పడుతున్నారు. క్వింటాలు ధాన్యానికి పది కిలోల వరకు అదనంగా ఇస్తేనే రైతులు నుంచి సేకరిస్తున్నారు. రైతు సేవా కేంద్రంలో ట్రక్ షీక్ తీసుకుని మిల్లుకు ధాన్యం తీసుకెళ్లిన రైతులు తిరిగి వెనక్కి రాలేక, మిల్లర్లు అడిగిన ధాన్యం అదనంగా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. బొబ్బిలి మండలంలోని కింతలివానిపేట, కోమటిపల్లి, కలవరాయి మిల్లులకు ధాన్యం తరలిస్తే క్వింటాలుకు పది కిలోల వరకు అదనంగా ధాన్యం తీసుకుంటున్నారని,గోనె సంచులను తామే సమకూర్చుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

## రాజవొమ్మంగిలో యుటిఎఫ్ అత్యవసర కార్యవర్గ సమావేశం



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యుటిఎఫ్ ) రాజవొమ్మంగి మండల శాఖ అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షులు గొలగాని శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు గొలగని శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు ఐ. ఆర్ ప్రకటించాలని. పి.ఆర్. సి కమిషను వెంటనే వేయాలని. డి ఏ లను మరియు ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని. బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని. ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ని ప్రకటించాలని. ఇప్పటికీ కొన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు జీతాలు అందలేదని. ఉద్యోగులందరికీ ఒకటవ తారీఖున జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూ.టీ.ఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఈనెల 18వ తారీఖున అల్లూరి జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొలగని శ్రీను, కానెం శ్రీను తో పాటుగా సహ అధ్యక్షులు జంపా రాంబాబు, సహాధ్యక్షురాలు శ్రీమతి కోడూరి లోవరాజు, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, మండల మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మహిళా కమిటీ కన్వీనర్ విజయ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి, జిల్లా కౌన్సిలర్స్ పి రమణ, ఎం సత్యవతి, సిపిఎస్ కన్వీనర్ దొండ్ల అప్పన్న, మండల కార్యదర్శిలు, నీలాద్రి రాజబాబు, చెన్నంశెట్టి చిట్టిబాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేతిపంపు మరమ్మత్తుల పనులు పూర్తి చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు

**అడ్డతీగల, పతాకం న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం భీముడుపాకలు గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి చేతిపంపులు పనిచేయకపోవడంతో అధికారులను తెలియపరచగా పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు పీసా ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనుబాబు, మరియు తెలుగుదేశం పార్టీ భూత్ కమిటీ సభ్యుడు ఎస్ చెల్లారావు వారి ఆధ్వర్యంలో గ్రామంలో 2 వీధులలో చేతి బోర్లు పనిచేయడం లేదు ఒక బోర్ లో నూతన పైపు మరమ్మతులు చేపట్టగా రెండో బోర్ లో రెండు నూతన పైపులు అమర్చారు గ్రామ సమస్యలు అధికారులకు తెలియజేయగా వెంటనే స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించినందుకు గ్రామస్తులు అధికారులకు కూటమి నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం: ఎమ్మెల్యే మత్స్యలింగం



**అరకులోయ, పతాకం న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం దుర్మార్గపు చర్య అని అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం అరకు వ్యాలీ మండల కేంద్రంలోని అరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన 'కోటి సంతకాలు' కార్యక్రమం అరకు నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తయిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ మోడల్‌లో ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తోందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేసారి 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు శంకుస్థాపన చేశారని, అందులో 5 కాలేజీలను 2023-24లోనే ప్రారంభించి 750 అదనపు ఎంబీబీఎస్ సీట్లు కల్పించారని గుర్తు చేశారు.ఈ కాలేజీల నిర్మాణం పూర్తయితే జగన్ పేరు మరింత ఎగసి పడుతుందనే ఈర్ష్యతోనే ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో నిర్మాణమే జరగలేదని అబద్ధాలు చెబుతోందని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

బుధవారం ఉదయం 11 గంటలకు, అరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి, సేకరించిన సంతకాల పత్రాలను అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయం పాడేరులో జిల్లా పార్టీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు కు అందజేస్తామని తెలిపారు.

## విశాఖ స్టీల్‌ప్లాంటులో

# సీసీ టీవీ కెమెరాలు?




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** స్టీల్‌ప్లాంటులో రోజురోజుకూ పెరుగుతున్న ప్రమాదాలకు కారణాలు గుర్తించడానికి అడుగడుగునా సీసీ టీవీ కెమెరాలు పెట్టాలని యాజమాన్యం భావిస్తోంది. కర్మాగారం ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో ముడి పదార్థాలు సమకూర్చకుండా, ప్రధాన విభాగాలకు సకాలంలో నిర్వహణ పనులు చేపట్టకుండా...అరకొర వనరులతోనే 92 శాతం ఉత్పత్తి సాధించాలని ఉద్యోగ, కార్మిక వర్గాలపై ఒత్తిడి పెడుతున్నారు. ఇచ్చిన లక్ష్యం సాధించకపోతే ఆ మేరకు జీతాల్లో కోత పెడుతున్నారు. నవంబరు నెల జీతాలు ఆ విధంగానే పంపిణీ చేశారు. అందుబాటులో ఉన్న వాటితోనే పూర్తి ఉత్పత్తికి యత్నిస్తుంటే... ప్రమాదాలు జరుగుతున్నాయి. రా మెటీరియల్ సరఫరా చేసే కన్వేయర్ బెల్ట్‌లు ఎక్కడికక్కడ తెగిపోతున్నాయి. గతంలో ఇలా జరిగితే సాధారణ అంశంగా భావించిన యాజమాన్యం ఇప్పుడు మాత్రం ఉద్యోగులే కావాలని ఆ బెల్ట్‌లను కోసేస్తున్నారంటూ ప్రచారం ప్రారంభించింది. ఈ కారణం చూపించి ప్లాంటు చరిత్రలో తొలిసారి ఓ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదిలావుండగా మూడో నంబరు బ్యాటరీలో ఓవెన్ చార్జింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. దీంతో 22 పుషింగ్‌లకుగాను 18 మాత్రమే వచ్చాయి. ఇలా ప్రతి విభాగంలో పరిమితికి మించి ఒత్తిడి పెట్టడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఉత్పత్తి తగ్గిపోతోంది. ఇది ఉద్యోగులు, కార్మికుల కుట్రగా యాజమాన్యం చిత్రీకరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్లాంటు మొత్తం ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు పెట్టాల్సి ఉందని యాజమాన్యం కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపింది. స్టీల్ ప్లాంటు 25 వేల ఎకరాల్లో విస్తరించి ఉండగా 267 కి.మీ. పొడవున సీసీ టీవీ కెమెరాలు పెట్టాలని యాజమాన్యం చెబుతోంది. పరిశ్రమల్లో సాధారణంగా ప్రతి 100 మీటర్లకు ఒక కెమెరా పెడతారు. అయితే విభాగాల లోపల ఏమి జరుగుతున్నదో తెలియాలంటే...అంతకు రెట్టింపు సంఖ్యలో సీసీ టీవీ కెమెరాలు అవసరం అవుతాయి. గతంలో ఎన్నడూ ఇలా లేదని, ఇప్పుడు అనుమానాల నివృత్తి కోసం ఈ సీసీ టీవీ కెమెరాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించడం అవసరమా?...అని బీజేపీ పెద్దలు ఆలోచిస్తున్నారు. ఏర్పాటుచేస్తే సరిపోదని, వాటి నిర్వహణ, మానటరింగ్ చాలా పెద్ద విషయమని అంటున్నారు. ఇంకో 20 రోజుల్లో పదవీ కాలం పూర్తయిపోయే ఇన్‌చార్జి సీఎండీ అనుమానాల నివృత్తి కోసం కోట్ల రూపాయల వ్యయం దండగ అని అభిప్రాయపడుతున్నారు. ప్లాంటులో జరిగే విషయాలపై సీఎండీ ఇచ్చే నివేదికలు ఒకలా ఉంటే...ఉద్యోగ సంఘాలు చెబుతున్న అంశాలు వేరొక విధంగా ఉంటున్నాయని ఏది వాస్తవమో తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుండగా ప్రస్తుత యాజమాన్యంలో సీఎండీ సక్సేనా గత ఏడాది కాలంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల ప్లాంటుపై పడిన ఆర్థిక భారంపై సీబీఐతో వెంటనే విచారణ చేయించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆయన పదవీ విరమణ చేసిన తరువాత విచారణ చేపట్టినా ప్రయోజనం ఉండదని ఇప్పుడే దానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సంఘాలు లేఖలు రాశాయి. ఈ నేపథ్యంలో సీఎండీకి పదవి కాలం పొడిగించే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది.

## అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు చెల్లించలేని కూటమి ప్రభుత్వం:సుధాకర్

**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగం జల్లి సుధాకర్ తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్సార్ సిపి గవర్నమెంట్ సంవత్సర కాలంలో ఎప్పుడో బడ్జెట్ వచ్చే టైంలో ఒకటవ తేదీన ఇవ్వలేకపోయాము తప్ప ఐదు సంవత్సరాలు కాలంలో ఉద్యోగులన%ఎబ% ఇబ్బంది పెట్టలేదని ఆయన అల్లూరి జిల్లా ఐడిఏ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించి ఇప్పటివరకు రెగ్యులర్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు డయల్ వేజి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అయితే రెండు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం చాలా ఇబ్బంది కరమని బాధితుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు డిసెంబర్ జనవరి నెలలో పండగలు చేసుకునే సాంప్రదాయం ప్రతి ఇంటిలో కూడా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు నేడు కూటమి ప్రభుత్వం కష్టపడ్డ కార్మికులకు గౌరవ వేతనము చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు లక్ష 37 వేల కోట్లు అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన పత్రికా సమావేశంలో ప్రశ్నించారు సంక్షేమ పథకాలు సక్రమంగా ఇవ్వట్లేదని కనీసం ఉద్యోగుల జీతాలు ఇవ్వలేని అసమర్థ పాలన ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

## ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ధర్నా



**మంగళగిరి, పతాకం న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రావలసిన 100 శాతం రాయితీలను విడుదల చేయాలంటూ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమం మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరింది. మంగళగిరి ఏపీఐఐసీసీ భవనం గేటు వద్ద ఈ ధర్నా కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రావలసిన పారిశ్రామికవేత్తల రాయితీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8000 మందికి రూ.500 కోట్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. మెగా పరిశ్రమలకు మాత్రం వందల కోట్ల రూపాయలు కేటాయించారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీలకు 90 శాతం నిధులు కూడా విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావల్సిన నిధులను విడుదల చేసేంతవరకు ధర్నాను విరమించేదిలేదని అక్కడే బైఠాయించారు. ఈ ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు అన్ని జిల్లాల నుండి తరలివచ్చారు. సోమవారం ఏపీఐఐసీసీ అడిషనల్ డైరెక్టర్ రామలింగరాజుకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఇంతవరకు సమాధానం చెప్పలేదని వారంతా వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ నాయకులు ఆనర్ బాబు, రాజశేఖర్, కే సత్యనారాయణ, కే సత్య, నాగలక్ష్మి, మేరీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం



**కొత్తవలస, పతాకం న్యూస్:** కొత్తవలస వెలుగు మండల కార్యాలయం లో మంగళవారం ఎ పి యమ్ ఎ. వెంకటరమణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు విజన్ బిల్డింగ్ పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు కె.సావిత్రి , సంస్థాగత నిర్మాణం ఎ పి యమ్ వి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపియమ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత క్రింద 10 మండల సమాఖ్యలను రెండవ విడత క్రింద 4 మండల సమాఖ్య లు మూడవ విడత క్రింద 3 మండల సమాఖ్యలు మోడల్ గా తయారు చేయడానికి జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. 2 వ విడత క్రింద కొత్తవలస మండలాన్ని మోడల్ గా తయారు చేయడడానికి తీసుకోవడం జరిగిందని అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు కె.సావిత్రి మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాలలో సంస్థలను బలోపేతం చేయాడానికి, వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి, నాయకత్వ బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యాలు పెంపు మొదలగు విషయాలపై చర్చించడం జరిగినది. అని అదేవిధంగా సమాఖ్య స్థాయిలో ప్రాధాన్యతలను గుర్తించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి, దీని ద్వారా బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకొని వాటిని అమలు చేయడం ద్వారా భవిష్యత్ లో సంస్థలు బలోపేతం చేయడానికి అవకాశం ఉందని ఈ సందర్బంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సి ఎచ్ లక్ష్మి ప్రసన్న, ఎల్ సి అబద్దం, సిసి లు అప్పలస్వామి, అప్పలనాయుడు, భారతి, మండల సమాఖ్య మెంబర్లు, విఓఏ లు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

**కొయ్యూరు డెక్కన్ న్యూస్:** పీఎం ఉషా పథకంలో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి. చిట్టబ్బాయి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధస్సు) పై ఐదు రోజుల వర్క్‌షాప్ 8-డిసెంబర్ నుండి 12డిసెంబర్ వరకు మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డా.కె.సుధ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్‌లో అవసరమయ్యే నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయుక్తమవుతుందని.కృత్రిమ మేధస్సు ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దీని గురించి పూర్తి అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా.డి.రాజుబాబు,కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్,జూవాలజీ లెక్చరర్ డా.బి.కృష్ణ,ట్రైనర్ కె.తేజేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో బోధించబోయేకృత్రిమ మేధస్సు పరిచయం,ఏఐ వినియోగాలు మరియు ప్రమాదాలు,జనరేటివ్ ఏఐ,ప్రాంప్ట్ ఇంజినీరింగ్,ఏఐ తోచిత్రాలు భోదించబడుతుందని,విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఇండిగోను తక్షణమే జాతీయం చేయండి: సీపీఐ నారాయణ



**హైదరాబాద్, పతాకం న్యూస్:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా వందలాది విమానాలను రద్దు చేయడం, ఆలస్యంగా నడపడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇండిగోకు కేటాయించిన స్లాట్లలో 5 శాతం మేర కోత విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. డీజీసీఏ తాజా నిర్ణయంతో ఇండిగో నడిపే విమానాల సంఖ్యలో సుమారు 110 సర్వీసులు తగ్గే అవకాశం ఉంది. ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఇండిగో వైఖరిపై రాజకీయ నేతల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సీపీఐ అగ్రనేత నారాయణ ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. ఇండిగో సంస్థను తక్షణమే జాతీయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కేంద్రం విధించిన నిబంధనలను పాటించకుండా ఇండిగో యాజమాన్యం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పౌర విమానయాన రంగంలో ఇండిగోకు 64 శాతం వాటా ఉందని, ప్రభుత్వ రంగంలో విమానయాన సంస్థలు లేకపోవడం వల్లే ఇలాంటి సంక్షోభాలు తలెత్తుతున్నాయని నారాయణ విమర్శించారు.

# నేటి నుంచి సౌత్‌జోన్ యూనివర్సిటీల వాలీబాల్ పోటీలు



**కాకినాడ, పతాకం న్యూస్:** డిసెంబర్ 10 నుంచి కాకినాడ జేఎన్టీయూ వేదికగా సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయని వైస్‌చాన్స్‌లర్ సిఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు ఐదు రోజుల పాటు జరుగనున్నాయని చెప్పారు. ఈ వాలీబాల్ పోటీలపై మంగళవారం జేఎన్టీయూకే వీసీ చాంబర్ హాలులో విలేకరులతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల యూనివర్సిటీలకు చెందిన మొత్తం 138 జట్లు పాల్గననున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2,200 మంది క్రీడాకారులు పాల్గననున్నారని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. డిసెంబరు 10 ఉదయం నిర్వహించే ప్రారంభ కార్యక్రమానికి పలువురు గౌరవాధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఆదిత్య యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ కళాశాల, జేఎన్టీయూలో రెండు గ్రౌండ్లలో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, క్రీడా మైదానాలు, వసతి సదుపాయాలు, వైద్య బ అందాలు సిద్ధంగా ఉంచినట్లు నిర్వాహకులు చెప్పారు. నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలలో నాలుగు గ్రూపులుగా విభజించామని చెప్పారు విజేతలైన ఆటగాళ్లకు నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పాల్గన్న ప్రతీ క్రీడాకారుడికి ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తామని దీనివల్ల ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని చెప్పారు. 2011 నుంచి జేఎన్టీయూకే లో వివిధ రకాల క్రీడల పోటీ నిర్వహిస్తున్నామని వాలీబాల్ పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి అని వీసీ ప్రసాద్ చెప్పారు. డిసెంబరు 16న ఈ పోటీలు ముగియనున్నాయని ప్రసాద్ చెప్పాడు ఈ సమావేశంలో స్టూడెంట్ స్పోర్ట్స్ విభాగ డైరెక్టర్ ఏ క అష?మోహన్, రెక్టార్ పి సుబ్బారావు, ఓఎస్డి డి కోటేశ్వరరావు, పివి రమణ, జివి రాజు, జి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** నేడు కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పుట్టినరోజు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె దృఢంగా పోరాడతారు. ధైర్యం, స్థితిస్థాపకత, త్యాగం, నిస్వార్థ అంకితభావంతో ప్రతి సవాలును ఎదుర్కొంటూ దయకు చిహ్నంగా నిలిచారు. ఆమె దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఖర్గే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా, సోనియాగాంధీకి ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె దీర్ఘాయుషుతో, మంచి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ మోడీ ఎక్స్ పోస్టులో సోనియాకు బర్త్‌డే విషెస్ తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కె స్టాలిన్ సోనియాకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె జీవితం త్యాగానికి, నిస్వార్థమైన ప్రజా జీవితం, సెక్యులరిజం, రాజ్యాంగ విలువలను కాపాడాలనే స్థిరమైన సంకలాన్ని ప్రతిబింబిస్తుంది. ఆమె సూత్రప్రాయమైన మార్గం, మార్గదర్శకత్వంతో ప్రగతిశీల, సమ్మిళిత 'ఇండియా ' కోసం మన సమిష్టి ప్రయత్నాలను కొనసాగిద్దాం' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో సోనియా గురించి రాసుకొచ్చారు.

# ఏలూరు జీజీహెచ్‌లో అమానుషం.. రూ.5వేలు ఇస్తేనే పోస్టుమార్టం




**ఏలూరు, పతాకం న్యూస్:** 'ఏలూరు సర్వజన ఆసుపత్రి పోస్టుమార్టం విభాగంలో అత్యంత దారుణమైన పరిస్థితి కొనసాగుతోంది. తమ ధన దాహానికి మృతదేహాలను సైతం వదలని పరిస్థితి నెలకొంది. జాలి, దయ అనేది లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చనిపోయిన వ్యక్తికి పోస్టుమార్టం చేసేందుకు అక్కడి వైద్యులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టెడు బాధలో ఉన్న కుటుంబీకులు వైద్యుల తీరు చూసి ఇదేం దారుణమంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. నిరుపేదల కుటుంబీకులైతే అడిగినంత డబ్బు సమకూర్చలేక నానాయాతన పడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎంతో పేరుగాంచిన ఏలూరు జిల్లా ఆసుపత్రి బోధనా ఆసుపత్రి (మెడికల్ కాలేజీ)గా మారిన తర్వాత అక్కడి పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, పురుగుల మందు తాగిన కేసులు ఎక్కువగా ఏలూరు సర్వజన ఆసుపత్రికి వస్తుంటాయి. చికిత్స అందించినప్పటికీ ఒక్కోసారి పరిస్థితి వికటించి మరణిస్తున్నారు. అలా మృతి చెందిన కేసుల్లో పోస్టుమార్టం తప్పనిసరి అవుతోంది. మృతుడు స్వస్థలానికి సంబంధించిన విఆర్‌ఒ, సంబంధిత మండలానికి చెందిన పోలీసులు వచ్చి శవ పంచనామా చేసి రిపోర్ట్‌ను తయారు చేస్తారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యులు పోస్టుమార్టం చేయడం జరుగుతోంది. జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు పోస్టుమార్టానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందీ ఉండేది కాదు. బోధనా ఆసుపత్రిగా మారిన తర్వాత పరిస్థితి ఘోరంగా తయారైందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. పోస్టుమార్టం చేసేందుకు చనిపోయిన వ్యక్తి కుటుంబం నుంచి రూ.ఐదు వేల వసూలు చేయడం అంతటా హాట్‌టాపిక్‌గా మారింది. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే పోస్టుమార్టం చేసేందుకు రాకుండా వైద్యులు మొరాయిస్తున్నట్లు మృతుని బంధువులు చెబుతున్న పరిస్థితి. ఆసుపత్రి లెక్కల ప్రకారం ప్రతినెలా 45 నుంచి 50 వరకూ పోస్టుమార్టాలు జరుగుతున్నాయి. ఒక్కో మృతదేహానికి రూ.ఐదు వేలు వసూలు అంటే దాదాపు రూ.2.50 లక్షలకుపైగా వసూళ్ల ప్రక్రియ సాగుతోంది. ఇదంతా యథేచ్ఛగానే సాగిపోతోంది. మామూలుగా అయితే పోస్టుమార్టం చేసిన తర్వాత మృతదేహాన్ని ప్యాక్ చేయడానికి చాప వంటి కొన్ని వస్తువులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందుకు సంబంధించి రూ. 1500 వరకూ ఖర్చువుతోంది. అక్కడి వరకూ ఇవ్వడానికి పెద్దగా ఇబ్బంది లేదు. పోస్టు మార్టం చేసే వైద్యులకు రూ.ఐదు వేలు ఎందుకివ్వాలన్న ప్రశ్న అందరినీ వెంటాడుతోంది. డబ్బులు ఇవ్వకపోతే పోస్టుమార్టం ఆలస్యం కావడం, తర్వాత డెత్ సర్టిఫికెట్ ఇవ్వరన్న భయంతో డబ్బులు ఇస్తున్న పరిస్థితి నెలకొంది. పోస్టుమార్టం చేసే వద్ద వసూలు అంతా అక్కడికొచ్చిన పోలీసులతోనే వైద్యులు చేయిస్తున్నారంటూ చర్చ సాగుతోంది. ఏదైనా మృతదేహానికి సంబంధించిన ప్రక్రియలో ఎస్‌ఐ, లేకపోతే ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్ ఎవరో ఒకరు హాజరు కావాల్సి ఉంటుంది. అనేక పని ఒత్తిళ్ల కారణంగా కొన్నిసార్లు ఎస్‌ఐలు రాలేకపోతున్న పరిస్థితి కొనసాగుతోంది. చనిపోయిన కుటుంబం నుంచి డబ్బులు వసూలు చేసి ఇచ్చే బాధ్యత పోలీసులకే వైద్యులు అప్పగిస్తున్న పరిస్థితి నెలకొంది. ఒకవేళ పోలీసులు నిరాకరిస్తే ఎస్‌ఐను తీసుకురండని, లేకపోతే ఏదో ఒక కాగితం లేదంటూ ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులకు సైతం ఏంచేయాలో తెలీక పోస్టుమార్టం చేసే వైద్యులకు డబ్బులు ఇవ్వాలంటూ చనిపోయిన కుటుంబ సభ్యులపై ఒత్తిడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. డబ్బులు ఇవ్వపోతే పోస్టుమార్టం ప్రక్రియ నిలిచిపోతుందన్న భయం కుటుంబీకులను వెంటాడుతోంది. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు రూ. లక్షల్లో వేతనాలు ఉంటాయి. అయినప్పటికీ మృతదేహాలకు పోస్టుమార్టంలో డబ్బులు వసూలు చేయడం అందరినీ తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహం ప్యాక్ చేయడానికి రూ. రెండు వేలు, పోస్టుమార్టం చేసినందుకు రూ.ఐదు వేలు తప్పనిసరిగా కట్టాల్సిన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. పోస్టుమార్టం చేసేవద్ద ఎవరికీ డబ్బులు ఇవ్వక్కర్లేదని బోర్డులు పెట్టి, ఎవరైనా డబ్బులు అడిగితే ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేయండని అక్కడి అధికారులు ఎందుకు చేయడంలేదో అర్థంకావడం లేదు. సామాన్య కుటుంబీలకు చెందిన వారైతే డబ్బులు కట్టలేకపోతున్నారు. దీంతో ఊళ్లో గ్రామ పెద్దలు డబ్బులు చెల్లించి మృతదేహాన్ని తీసుకెళ్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయి. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు. దీనిపై ఏలూరు సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ హనుమాన్ నాయక్‌ను డబ్బులు వసూలుపై వివరణ కోరగా సూపరింటెండెంట్ వచ్చాక తెలియపరుస్తామని, పోస్టుమార్టానికి డబ్బులు కట్టనవసరం లేదని ఆయన తెలిపారు.చెప్పాలంటే యాజమాన్యాలకు సహకరిస్తూ, కావాల్సిన పరిహారాన్ని అర్థించాలి తప్ప డిమాండ్ చేసి బాధ పెట్టకూడదట. ఇలాంటి వాటిని కార్మిక చట్టాలంటారా? యాజమాన్య చట్టాలంటారా? కార్మిక చట్టాల అమలుకు బాధ్యత వహించాల్సిన కేంద్రం కేవలం అవి అమలు జరిగేందుకు తోడ్పాటును అందిస్తుందట. అంటే ఇకనుండి యాజమాన్యాలు కార్మిక చట్టాలను పాటించకపోయినా అమలు చేయకపోయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన ఉండదు. ఒకవేళ కార్మికులెవరైనా తమ దృష్టికి తీసుకువస్తే ఇరు పక్షాలకు సూచనలు చేస్తుంది. ఇలాంటి పరిస్థితి ఇప్పుడు కొనసాగుతూనే ఉన్నది. అనేక కంపెనీలు ప్రావిడెంట్ ఫండ్ చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్రం కేవలం సూచనప్రాయంగా కూడా మందలించడం లేదు. కార్మికులు, కార్మిక సంఘాలు కోర్టుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా ఫలితాల సున్నా. పి.ఎఫ్ డిపార్ట్‌మెంట్లు ఏమీ చేయలేని అసహాయతలో ఉన్నాయి. ఇకనుండీ ఇది అధికారికంగా యాజమాన్యాలకు లభించే హక్కుగా మారబోతున్నది. కాంట్రాక్ట్ ఎంప్లారుమెంట్ కల్పించే కాంట్రాక్టర్, వర్కర్లకు కాంట్రాక్ట్‌లోని అన్ని సదుపాయాలను కల్పించకపోతే, వర్కర్ల సేవలు పొందే ప్రిన్సిపల్ ఎంప్లాయర్ బాధ్యత వహించాలని కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్స్‌డ్ ఎంప్లారుమెంట్ చట్టంలో ఉండేది. లేబర్‌కోడ్ లలో దీన్ని పూర్తిగా తొలగించారు. ఇప్పుడు కాంట్రాక్టర్ బాధ్యత కూడా చట్ట పరిధి నుంచి తొలగిపోతున్నది. వర్కర్లను ఇష్టారీతిన తొలగించడానికి అనేక కారణాలతో పాటు మార్కెట్లో చౌకగా లభించే వర్కర్లు ఉన్నారని చూపించడానికి కూడా వెసులుబాటు కల్పిస్తున్నారు. గతంలో కంపెనీలలో కార్మికులకు సంబంధిత అంశాలను పరిశీలించడానికి ఇన్‌స్పెక్టర్‌ను నియమించేది. ఇప్పుడు దాని పేరు ఫెసిలిటేటర్‌గా మార్చుకున్నారు. ప్రస్తుతం ఉన్న లేబర్ పాలసీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్‌లో, విధానసభలో చర్చించిన అనంతరం రాజ్యాంగం ద్వారా ఏర్పడినది. స్వాతంత్ర్యానికి పూర్వమే అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ మొదలైంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 2015 నుండి ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశాలు జరగడం లేదు. "కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, ప్రభుత్వం" కలిసి కార్మిక చట్టాల అమలు, కార్మికుల వెతలు, యాజమాన్య వ్యవస్థ స్థితిగతుల వంటి వాటిపై చర్చించాల్సిన అధికారిక కార్యక్రమం పూర్తిగా విడనాడబడింది. దీన్నిబట్టి కార్మికుల పట్ల కార్మిక సంఘాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎంతటి నిర్లక్ష్యపూరిత వైఖరి ఉన్నదో స్పష్టమవుతోంది. ఇకనుండి 'ఫేర్ వేజ్, లివింగ్ వేజ్, మినిమమ్ వేజ్' అన్న విధానాలు ఉండవు. యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై వేతనాలు ఆధారపడి ఉంటాయి. పెట్టుబడిదారులు కంపెనీ లాభాల కోసం వర్కర్ల వేతనాలను టార్గెట్ చేసుకోవడం చూస్తున్నాం. అయితే కార్మికోద్యమ చరిత్రలో ఏనాడూ యాజమాన్యాలుగానీ ప్రభుత్వాలుగానీ తమ దయాదాక్షిణ్యాలతో చేయి విదిలించిన సందర్భాలు లేవు. ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, చట్టాలు పోరాడి సాధించుకున్నవే తప్ప బుర్జువా పాలకులు ఇష్టంతో ప్రసాదించినవి కాదు. రాజకీయాలు పూర్తిగా డబ్బు మయమైపోయి, అమాయక ఓటర్లను చిరు కోరికలతో మోసం చేసే ప్రక్రియలో పాలక వర్గాలకు ఆశ్రిత పెట్టుబడిదారులు ఉపయోగపడుతున్నారు కాబట్టే ఇలాంటి దుర్నీతి చట్టాలు ముందుకొస్తున్నాయి. వీటిని ఎదుర్కొనే భాష కేవలం పోరాటం మాత్రమే.

# బెల్ట్‌షాపులపై భగ్గుమన్న మహిళలు

**బాపట్ల, పతాకం న్యూస్:** బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు సోమవారం రాత్రి ఉద్యమించారు. ర్యాలీగా వెళ్లి బాపట్ల జిల్లా పంగులూరు మండలం కోటపాడు గ్రామంలోని బెల్ట్ షాపులపై దాడి చేశారు. అక్రమంగా దాచిన మద్యం సీసాలను బయటకు తీసుకొచ్చి వీధిలో తగలబెట్టారు. ఇకనుంచి మద్యం అమ్మితే ఊరుకునేది లేదని నిర్వాహకులను హెచ్చరిక చేశారు. మద్యం వల్ల మా కుటుంబాలు నాశనమవుతున్నాయని, కుటుంబాల్లో కలహాలు చెలరేగి భార్యాభర్తలు విడిపోతున్నారని, పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమ తడాఖా చూపిస్తామని మహిళలు హెచ్చరించారు. వీరికి గ్రామస్తులంతా వీధిలోకి వచ్చి మద్దతు తెలిపారు. మద్యం షాపులను నిర్వాహకులను కట్టడి చేయండి అంటూ ప్రోత్సహించారు. ఐద్వా అఖిల భారత నాయకురాలు డి.రమాదేవి కోటపాడు గ్రామంలోని దళిత కాలనీలో మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మా గ్రామంలో ఏడు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, మద్యం వల్ల మా కుటుంబాలు సర్వనాశనమవుతున్నాయని తెలిపారు. మా గ్రామంలో మద్యం అమ్మడానికి వీల్లేదని, ఇందుకోసం ఏ పోరాటానికైనా సిద్ధమేనని చెప్పారు. అనంతరం మహిళలంతా బెల్ట్ షాపులపై దాడికి కదిలారు. తొలుత దళిత కాలనీ పక్కనే ఉన్న బత్తుల కొండలు బెల్ట్ షాపుపై దాడి చేశారు. మద్యం సీసాల కోసం వెతికారు. ముందుగానే సమాచారం అందుకున్న కొండలు వాటిని వేరేచోటకు పంపాడని తెలుసుకొని మహిళలు అక్కడి నుండి ఇరగని గోవిందమ్మ బెల్ట్ షాపు వద్దకు వెళ్లారు. ఆమెతో మాట్లాడారు. పంగులూరు, ముప్పవరం బ్రాందీ షాపుల నుండి మద్యం బాటిళ్లు తీసుకొస్తున్నానని, రోజుకు పది క్వార్టర్ల మద్యం అమ్ముతున్నానని, రూ.400 ఆదాయం వస్తోందని గోవిందరమ్మ చెప్పారు. ఇక నుండి మద్యం అమ్మితే ఊరుకోబోమని మహిళలు హెచ్చరించారు. ఆ తర్వాత గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి బెల్ట్ షాపులపై దాడి చేశారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపు నిర్వాహకులకు, వారికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మహిళలు వారి ఇంట్లోకి వెళ్లి దాచిపెట్టిన మద్యం సీసాలను, గ్లాసులను, కాళీ మద్యం సీసాలను బయటకు తీసుకొచ్చి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మద్యం వల్ల అనేక కుటుంబాలు సర్వనాశనమవుతున్నా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని మద్యం అమ్మకాలను



ప్రోత్సహిస్తోందని, మద్యం షాపుల్లో ఎమ్మెల్యేలకు కూడా వాటాలు ఉన్నాయని అన్నారు. రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బులను కొందరు మద్యానికి ఖర్చు పెడుతున్నారని, అటువంటి వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని తెలిపారు. గంజాయిని నిలువరించేందుకు నెల్లూరు జిల్లాలో పోరాడుతున్న పెంచలయ్యను గంజాయి ముఠా దారుణంగా హత్య చేసిందని, దానిపై ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదని అన్నారు. మద్యానికి, బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, సభ్యుడు గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు పోరాడారని, మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు 'బెల్ట్ షాపులను నివారించాలి, బెల్టు షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి, మా ఊరికి మద్యం వద్దు, గంజాయి గుండాల దాడికి బలైన పెంచలయ్యకు జోహార్' అంటూ నినాదాలు చేశారు.

# ఏ వయసుకు ఆ టెస్ట్‌లు చేయించుకోవాలి?

కాలం మారింది. మూడు పదులు నిండకుండానే జీవనశైలి వ్యాధులు చుట్టుముడుతున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ లాంటివి సాధారణమైపోయాయి. ప్రమాదకర రుగ్మతల విషయంలోనూ ఓ కన్నేసి ఉండాలని నిపుణులు చెబుతున్నారు. వివిధ రకాల పరీక్షలు చేస్తామంటూ ఊదరగొట్టేవారూ ఎక్కువైనా నేపథ్యంలో ఎడాపెడా కాకుండా పరీక్షలకు ఓ పద్ధతిని అనుసరించాలని అంటున్నారు. ఈ క్రమంలో ఏ వయస్సులో ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో తెలుసుకుందాం!



**20 ఏళ్ల లోపు :** జంక్‌ఫుడ్ తినే పిల్లల సంఖ్య విపరీతంగా ఉంది. వీరిలో విటమిన్ల లోపం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో బి1, బి6,బి12 విటమిన్ల పరిస్థితిని సరిచూసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్న రక్తపోటును ప్రతి 3 నుంచి 5 సంవత్సరాలకు ఒకసారి తనిఖీ చేసుకోవాలని అధ్యయనం పేర్కొంది. అధిక బరువు, అసాధారణంగా ఎత్తు పెరగడం లాంటి లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్, మధుమేహం, ఒత్తిడికి సంబంధించిన 'కార్టిసాల్' పరీక్ష చేయించు కోవాలని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు యూరిక్ యాసిడ్ పరీక్షలు కూడా అవసరమంటున్నారు.

వ్యాధులు సోకడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జన్యువుల పాత్ర ఉంటుంది. కాబట్టి, జెనెటిక్ హిస్టరీ తెలుసుకోవడం మేలు చేస్తుంది. తల్లిదండ్రులకు మధుమేహం, థైరాయిడ్ లాంటి వ్యాధులు, గుండె సమస్యలు ఉండి ఉంటే 20 ఏళ్ల నుంచే 'కార్డియాక్ స్క్రీనింగ్' కూడా చేసుకోవాలి. కొద్దిగా నడిచినా ఆయాసం, చెమటలు వస్తుంటే అప్రమత్తమవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. 20 ఏళ్ల లోపు అమ్మాయిల్లో రక్తహీనత ఎక్కువ మందిలో కనిపిస్తోందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. గర్భాశయంలో ఏర్పడే పైబ్రాయిడ్స్ (గడ్డలు), ఐరన్ ప్రొఫైల్, రాండమ్ బ్లడ్ షుగర్ చూసుకోవడం మేలని చెబుత్ున్నారు.

ఆడపిల్లల్లో రుతుక్రమం సక్రమంగా లేకపోవడం వల్ల మైగ్రేన్ వస్తుంది. అధిక బరువు పెరిగి హార్మోన్ల అసమతుల్యత వల్ల పాలిసిస్టిక్ ఓ వ రీ డి సీ జ్ (పీసీవోడీ) కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారించు కోవాలని సూచిస్తున్నారు.

ప్రాథమిక పరీక్షలైన ఈసీజీ, థైరాయిడ్, ఆర్?బీఎస్ లాంటి పరీక్షలు నేరుగా చేసుకొని, ఫలితాలను డాక్టర్?కి చూపినా ఇబ్బంది లేదు. కానీ, స్కానింగ్?లు, రేడియేషన్?కు గురయ్యే పరీక్షలు మాత్రం డాక్టర్ల సలహా మేరకే చేయించుకోవాలి, రిపోర్ట్‌లలో ఫలితాలను సొంతంగా విశ్లేషించుకొని ఆందోళన చెందడం కూడా సరికాదు. వైద్యులకు చూపిస్తే వారు ఫలితాలను విశ్లేషించి అవసరమైన మందులను సిఫారసు చేస్తారు. తలనొప్పి వచ్చిన ప్రతిసారీ సీటి స్కాన్ అవసరం ఉండదు. ఒత్తిడికి గురైతే వచ్చే తలనొప్పి, కొన్ని సందర్భాల్లో మైగ్రేన్ ఉండే అవకాశం ఉంది. వాటిని సరిచూసుకోవాలి. వైద్యుల సూచనలతోనే స్కానింగ్?కు వెళ్లాలి. - డాక్టర్ ప్రవీణ్ కుమార్ కులకర్ణి, జనరల్ ఫిజీషియన్

### 20-40 ఏళ్ల మధ్య

మహిళల్లో 20 నుంచి 40 ఏళ్ల మధ్యలో బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్ష తప్పనిసరిగా చేయించు కోవాలని నిపుణులు చెబుతున్నారు. పురుషులు, స్త్రీలు ర్యాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్‌బీఎస్) హెచ్‌బీఏ1సీ పరీక్షలు చేసుకోవాలని అంటు న్నారు. స్క్రీనింగ్ పరీక్షలు, ఇవి వ్యాధులను ముందుగానే తనిఖీ చేయడానికి ఉపయో గించే వైద్య పరీక్షలు, ఆ సమయంలో వాటికి చికిత్స చేయడం సులభం కావచ్చని అధ్యయనం పేర్కొంది.

### 40-60 చాలా ముఖ్యం

ఈ వయసులో క్యాన్సర్ ముప్పు ఉంటుంది. మలబద్ధకం ఉండి, మలంలో రక్తం వచ్చినా, ఆహారం మింగడానికి ఇబ్బంది అనిపించినా, ఒత్తిడి వల్ల తలనొప్పి వచ్చినా తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలంటున్నారు నిపుణులు.

60 దాటాక క్యాన్సర్ పరీక్షలు సాధారణంగా చేయాల్సి ఉంటుంది. మగవారిలో ప్రొస్టేట్, కడుపు, ఎముక, బ్లడ్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం మేలని సూచిస్తున్నారు.

మెనోపాజ్ దశలో పాప్?స్మియర్, మామోగ్రామ్, బోన్‌మినరల్ డెన్సిటీ పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి. 40 నుంచి 74 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను కనుగొనడంలో మామోగ్రామ్‌లు ఉత్తమంగా పనిచేస్తాయని అధ్యయనం పేర్కొంది.



# మీ జుట్టు ఒత్తుగా, సిల్కీగా పెరగాలంటే..

మీ జుట్టు ఒత్తుగా మరియు సిల్కీగా పెరగడానికి క్యారెట్ ఎలా ఉపయోగించాలో తెలుసా? చాలా సింపుల్ క్యారెట్లు మీ చర్మం మరియు జుట్టుకు చాలా ప్రయోజనకరమైన లక్షణా లను కలిగి ఉన్నాయి. క్యారెట్ లో విటమిన్ ఎ మరియు ఇలతో నిండి ఉంటాయి. ఈ రెండూ మీ స్కాల్ప్‌కి రక్త ప్రసరణను ప్రేరేపిస్తాయి. ఇది మీ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చిన్న వయస్సులోనే జుట్టు నెరవడాన్ని నివారించడంలో సహాయపడుతుంది. క్యారెట్ యొక్క చాలా ఆరోగ్య ప్రయోజనాలు మీరు తలకు ఉపయోగించడం కంటే మీరు నేరుగా తింటే వాటి ప్రయోజనాలు మరింత ఎక్కువ పొందుతారు. అయితే, ఇది జుట్టు సంరక్షణ ఉత్పత్తిగా పెద్దగా దృష్టిని ఆకర్షించలేదు. కానీ క్యారెట్లు మీ జుట్టు పెరుగుదలకు ఎన్నో అద్భుతాలు చేస్తాయి. మెరిసే మృదువైన జుట్టును పొందడానికి క్యారెట్లు మీకు సహాయపడతాయి. ఈ కథనంలో మీరు మీ జుట్టు పెరుగుదల మరియు మందాన్ని ప్రోత్సహించే క్యారెట్‌తో చేసిన మూడు హెయిర్ మాస్క్‌లను కనుగొంటారు. బంగారం ఇకపై కొనడం కష్టమే.. 1979 కథ మళ్లీ రిపీట్.. బులియన్ వ్యాపారుల కీలక హెచ్చరిక ఇదే.. మెరిసే జుట్టు కోసం క్యారెట్ నూనె కావాల్సినవి: 1 క్యారెట్ ఆలివ్ నూనె ఒక గాజు మేసన్ కూజా ఎలా తయారు చేయాలి?: ఇడ్లీ, వడలు పక్కన పెట్టండి..మహారాష్ట్ర స్పెషల్ ఖప్రోలి ట్రై చేయండి..దూదిలా మెత్తగా.. క్యారెట్ తీసుకుని చిన్న ముక్కలుగా కట్ చేసి గాజు జార్ లో వేయాలి. కూజాను పూర్తిగా ఆలివ్ నూనెతో పూరించండి మరియు దానిని రక్షించడానికి కవర్ చేయండి. ఒక వారం పాటు, ఈ కూజాను చీకటి ప్రదేశంలో ఉంచండి. నూనె నారింజ రంగులోకి మారిన తర్వాత, శుభ్రమైన మరో గాజు బాటిల్లోకి వడగట్టుకోవాలి. ఈ నూనెను మీ తల మరియు జుట్టుకు ఉపయోగించిన 30 నిమిషాల తర్వాత, షాంపూతో కడగాలి. లాభాలు మీ జుట్టు మరియు స్కాల్ప్ కోసం క్యారెట్ ఆయిల్ యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడమే కాకుండా, జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోకుండా చేస్తుంది, అలాగే చుండ్రు మరియు పొడి చర్మాన్ని తొలగిస్తుంది. ఇంకా మంచిది, ఇది జుట్టు మరియు తలలో తేమ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోవడానికి ప్రధాన కారణాలు ఇవే.. మీరూ ఈ తప్పులు చేస్తున్నారా? మంద పాటి జుట్టు కోసం అవోకాడో నూనె కావాల్సినవి: ఒక పండిన అవోకాడో తేనె ఆలివ్ నూనె ఎలా తయారు చేయాలి?: అవకాడోను మెత్తగా పేస్ట్ చేయాలి. శుభ్రమైన గిన్నెలో పేస్ట్‌లో రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ మరియు ఒక టేబుల్ స్పూన్ తేనె కలపండి. మృదువైన పేస్ట్ చేయడానికి మూడు పదార్థాలను బాగా కలపండి.

తర్వాత దీన్ని మీ జుట్టుకు పట్టించి మసాజ్ చేయండి. 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో కడగాలి. తేలికపాటి షాంపూని అప్లై చేసి బాగా కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం, ఈ హెయిర్ మాస్క్‌ని నెలకు కనీసం రెండుసార్లు ఉపయోగించండి. లాభాలు ఈ మూడు పదార్థాల కలయిక మీరు ఎల్లప్పుడూ కోరుకునే మృదువైన, మెరిసే జుట్టును అందించడంలో సహాయపడుతుంది. అవోకాడోలో యాంటీఆక్సిడెంట్లు మరియు ఇతర పోషకాలు ఉన్నాయి, ఇవి దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేయడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. తేనె, మరోవైపు, పొడి జుట్టును మృదువుగా, తేమగా మరియు హైడ్రేట్ చేస్తుంది. ఆలివ్ ఆయిల్ మీ జుట్టును మెరిసేలా, మృదువుగా మరియు సిల్కీగా మార్చడంలో సహాయపడుతుంది.

# కన్వీనర్ సీట్లలో కోత?

## 70 నుంచి 50 శాతానికి కుదింపు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ తగ్గించేందుకు ప్రభుత్వం యత్నం



**అమరావతి, పతాకం న్యూస్:** ఉన్నత విద్య, వృత్తివిద్య కోర్సుల్లో కన్వీనర్ సీట్లలో కోత పెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తుంది. పేద విద్యార్థుల చదువులపై ప్రభావం పడే విధంగా బి కేటగిరి సీట్లలో కోతలు విధించి తద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చే ఆలోచన చేస్తునట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేసే ఈ ఆలోచన అచరణలోకి వస్తే పేద విద్యార్థులకు వృత్తివిద్య కోర్సులు దూరమయ్యే పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతం ఇంజనీరింగ్, ఫార్మసి వంటి కోర్సులు అందించే కళాశాలల్లో కౌన్సిలింగ్ ద్వారా బి కేటగిరి కోటా కింద 70శాతం, యాజమాన్య కోటా కింద 30శాతం సీట్ల ప్రతిపాదికన భర్తీ చేస్తోంది. బి కేటగిరి సీట్లకు రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య పర్యవేక్షణ మరియు నియంత్రణ కమిషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) ఫీజులను నిర్ధారిస్తోంది. బి కేటగిరి సీట్లకు నిర్ధారించిన ఫీజుకు మూడు రెట్లు అధికంగా యాజమాన్యం కోటా కింద ప్రైవేట్ కళాశాలలు వసూలు చేసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు ఈ విధానాన్ని మార్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తునట్లు తెలిసింది. బి కేటగిరి కింద భర్తీ చేసే 70శాతం సీట్లలో 20శాతం కోత విధించి దీనిని 50శాతానికే పరిమితం చేయాలని చూస్తోంది. బి కేటగిరిలో కోత విధించిన 20శాతం సీట్లను కొత్తగా ఎన్ఆర్ఐ కోటా కింద భర్తీచేయనునట్లు సమాచారం. యాజమాన్య కోటా కింద 30శాతం సీట్లను అలానే ఉంచనుంది. బి కేటగిరి కింద భర్తీ చేసే సీట్లను తగ్గిస్తే ఇంజనీరింగ్, ఫార్మసి వంటి వృత్తి విద్య కోర్సులకు పేద విద్యార్థులు దూరమయ్యే ప్రమాదం ఉంది. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం బి కేటగిరికే అమలవుతుంది. ఈ విభాగంలో ఎక్కువగా చేరుతోంది కూడా ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీ విద్యార్థులే. ఈ నిర్ణయం ద్వారా పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే ఆలోచనగా ప్రభుత్వం చేస్తునట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్రప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. సుమారు రూ.4,500కోట్ల వరకు ప్రైవేట్ కళాశాలలకు ప్రభుత్వం ఈ పథకం కింద బకాయిలు చెల్లించాల్సి ఉంది. బకాయిలు ఉండటంతో అటు ప్రైవేట్ కళాశాలలు కోర్సులు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించడం లేదు. కొన్ని కళాశాలలు విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను లను విడుదల చేసి విద్యార్థుల చదువులకు ప్రోత్సాహకం అందించాల్సిన ప్రభుత్వం, అలా చేయకపోవడం సరికాదని విద్యావేత్తలు అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం కొత్తగా నిర్మించిన వైద్య కళాశాలల్లో 107,108 జివోలను తీసుకొచ్చి పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసింది. 100శాతం పేదలకు దక్కాల్సిన వైద్య సీట్లను 50శాతానికే వైసిపి ప్రభుత్వం పరిమితం చేసింది. బి కేటగిరి కింద 50శాతం, ఎన్ఆర్ఐ 15శాతం, 35శాతం సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లు అనే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానాన్ని రద్దు చేస్తామని ప్రతిపక్షంలో ఉండగా చెప్పిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్(పిపిపి) పేరుతో వైద్య కళాశాలలను ప్రైవేట్‌కు కట్టబెడుతోంది. కొత్తగా ప్రవేశపెట్టే విధానంపై ఉన్నత విద్యాశాఖ త్వరలో ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలల అసోసియేషన్లతో చర్చలు జరపనునట్లు సమాచారం. అయితే ఉన్నత విద్యశాఖ చేస్తున్న ఆలోచనపై ఉన్నత విద్యామండలి అభ్యంతరం వ్యక్తం చేస్తునట్లు తెలిసింది.


# టాటా, మహీంద్రా, హ్యుందాయ్ ఈవీలపై భారీ తగ్గింపు... ఏ మోడల్‌పై ఎంతంటే..?



**ముంబై:** దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ కొంతకాలంగా స్తబ్దుగా ఉంది. ఈ నేపథ్యంలో అమ్మకాలను తిరిగి గాడిన పెట్టేందుకు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు రంగంలోకి దిగాయి. టాటా మోటార్స్, మహీంద్రా, హ్యుందాయ్, కియా వంటి కంపెనీలు తమ ఎలక్ట్రిక్ వాహనాలపై రికార్డు స్థాయిలో ఇయర్ ఎండ్ డిస్కౌంట్లను ప్రకటించాయి. కొన్ని మోడళ్లపై ఏకంగా రూ.7 లక్షల వరకు ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఇటీవల పెట్రోల్, డీజిల్ కార్లపై జీఎస్టీని ప్రభుత్వం తగ్గించడంతో వాటి ధరలు దిగివచ్చాయి. దీంతో కొనుగోలుదారులు వాటి వైపే మొగ్గు చూపారు. ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. ఈ క్రమంలో సంవత్సరం చివరిలో అమ్మకాలను పెంచుకోవడమే లక్ష్యంగా కంపెనీలు ఈ డిస్కౌంట్ వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి. ఈవీ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న టాటా మోటార్స్ తన కర్వ్ ఆర్ఎస్ మోడల్‌పై గరిష్ఠంగా రూ.3.50 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించింది. అలాగే టాటా పంచ్ ఈవీపై రూ.1.75 లక్షలు, నెక్సాన్ ఈవీపై రూ.1.50 లక్షలు, టియాగో ఈవీపై రూ.1.65 లక్షల వరకు తగ్గింపును అందిస్తోంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎక్స్‌యూవీ 9ఇ కారుపై రూ.3.50 లక్షలు, బీఈ6 మోడల్‌పై రూ.2.50 లక్షల వరకు ప్రయోజనాలను ఇస్తోంది. ఇక, ఇతర కంపెనీల విషయానికొస్తే, హ్యుందాయ్ తన ఐయానిక్ 6 కారుపై ఏకంగా రూ.7 లక్షల వరకు భారీ తగ్గింపును అందిస్తోంది. కియా ఈవీ6పై రూ.1.20 లక్షల వరకు బెనిఫిట్స్ ఉన్నాయి. ఎంజీ మోటార్ కూడా తన కామెంట్ ఈవీపై రూ.1 లక్ష, జెడ్ఎస్ ఈవీపై రూ.1.35 లక్షల వరకు ప్రయోజనాలను ప్రకటించింది. ఈ డిస్కౌంట్లలో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలు వంటివి కలిపి ఉంటాయని కంపెనీలు వెల్లడించాయి.




# టీమిండియాతో తొలి టీ20... టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా



భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ20 సిరీస్‌కు తెరలేచింది. కటక్‌లోని బారాబతి స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో, సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఈ సిరీస్‌లో మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు పటిష్టమైన లైనప్‌తో బరిలోకి దిగుతున్నాయి. టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తుండగా, అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా వచ్చే అవకాశం ఉంది. మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే వంటి హిట్టర్లు ఉన్నారు. బౌలింగ్ దళాన్ని జస్ప్రీత్ బుమ్రా ముందుండి నడిపించనున్నాడు. మరోవైపు, దక్షిణాఫ్రికా జట్టు కూడా పటిష్టంగా కనిపిస్తోంది. క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్ వంటి కీలక బ్యాటర్లతో పాటు, అన్రిచ్ నోర్కియా, లుంగి ఎంగిడి, కేశవ్ మహరాజ్ వంటి బౌలర్లతో సఫారీ జట్టు సమతూకంగా ఉంది. సిరీస్‌లో తొలి మ్యాచ్ కావడంతో గెలుపుతో శుభారంభం చేయాలని ఇరు జట్లు పట్టుదలగా ఉన్నాయి.

**భారత జట్టు:** అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్.

**దక్షిణాఫ్రికా జట్టు:** క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవాన్ ఫెరీరా, మార్కో యాన్సెన్, కేశవ్ మహరాజ్, లుథో సిపామ్లా, లుంగి ఎంగిడి, అన్రిచ్ నోర్కియా.

# ఐపీఎల్ 2026 వేలం- ఫైనల్ లిస్ట్ ఖరారు- 1,005 ప్లేయర్లు ఔట్




ఐపీఎల్ 2026 ఫీవర్ మొదలైపోయింది. ఇప్పటికే అన్ని జట్లు తాము రిటైన్, వదులుకున్న ప్లేయర్ల లిస్ట్?లను ప్రకటించాయి. ఇక తర్వలోనే ఐపీఎల్ వేలం కూడా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ప్లేయర్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. మొత్తం 350 మంది ప్లేయర్లకు సంబంధించిన ఆక్షన్?ను నిర్వహించనుంది. డిసెంబర్ 16 మధ్యాహ్నం 2:30 గంటలకు అబుదాబీలో నిర్వహించనుందని పేర్కొంది. ఈ మేరకు ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు పంపిన మెయిళ్లలో తెలిపింది.

ఈ వేలంలో పాల్గొనడానికి మొదట 1355 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆ ప్లేయర్ల జాబితా నుంచి 1005 మందిని తొలగించినట్లు ఐపీఎల్? ఫ్రాంఛైజీలకు చేసిన మెయిల్?లో బీసీసీఐ పేర్కొంది. అలాగే ఆ జాబితాలో 35 మంది కొత్త ఆటగాళ్ల పేర్లను చేర్చినట్లు తెలిపింది. అయితే డిసెంబర్ 16న జరిగే ఈ బిడ్డింగ్ ప్రక్రియలో మొదట బ్యాటర్లు, ఆల్ రౌండర్లు, వికెట్-కీపర్/బ్యాటర్లు, ఫాస్ట్ బౌలర్లు, స్పిన్ బౌలర్లు అనే విభాగాల వారీగా క్యాప్డ్ ఆటగాళ్లతో ప్రారంభం అవుతుంది. తరువాత, అన్‌క్యాప్డ్ ఆటగాళ్లకు కూడా ఇదే వరుస క్రమంలో జరిగే అవకాశముంది.

ఈ జాబితాలో దక్షిణాఫ్రికా ప్లేయర్ వికెట్ కీపర్/బ్యాటర్ క్వింటన్ డికాక్ పేరు చర్చనీయాంశంగా మారింది. పేరు నమోదు చేసుకోకపోయినా, కొన్ని ఫ్రాంఛైజీలు కోరవడం వల్లే డికాక్‌ను జాబితాలో స్థానం దక్కినట్లు తెలుస్తోంది. గతంలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన డికాక్? ఇటీవల తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఇక విశాఖపట్నం వేదికగా భారత్?తో జరిగిన మూడో వన్డేలో సెంచరీ చేశాడు. రానున్న వేలంలో క్వింటన్ డికాక్? రూ.కోటి ఉంటుందని తెలుస్తోంది. అయితే గత వేలంలో పోలిస్తే అతడి ధర 50 శాతం తగ్గినట్లే. అప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ అతన్ని రూ.2 కోట్లకు తీసుకుంది. డికాక్‌తో పాటు శ్రీలంక ఆటగాళ్లు ట్రావీన్ మాథ్యూ, బినురా ఫెర్నాండో, కుశాల్ పెరీరా, దునిత్ వెల్లలాగే వంటి అంతర్జాతీయ ఆటగాళ్లు కూడా కొత్తగా జాబితాలో చేరారు. అఫ్గానిస్థాన్?కు చెందిన అరబ్ గుల్, వెస్టిండీస్ ప్లేయర్ అకీం ఆగస్టే తొలిసారిగా ఐపీఎల్ వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మన ఆటగాళ్లలో విష్ణు సోలంకి, సాదెక్ హుస్సేన్ సహా మరో 20 మందికి అవకాశం దక్కిం ది.విదేశీ ఆటగాళ్లలో కామెరూన్ గ్రీన్, లివింగ్‌స్టోన్ భారీ ధర పలికే అవకాశముంది. టీమ్ ఇండియా ప్లేయర్లలో మయాంక్ అగర్వాల్, కేఎస్ భరత్, రాహుల్ చాహర్, ఆకాశ్ దీప్, దీపక్ హుడా, వెంకటేశ్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ మావి, నవదీప్ సైనీ, చేతన్ సకారియా, కుల్దీప్ సేన్, పృథ్వీ షా, రాహుల్ త్రిపాఠి, సందీప్ వారియర్, ఉమేశ్ యాదవ్ వేలంలో బరిలో నిలిచారు. ఈ వేలంలో మొత్తం 350 మంది ప్లేయర్లకు అన్ని ఫ్రాంఛైజీలు కలిపి 77 స్లాట్లు ఉన్నాయి. ఇందులో విదేశీ ప్లేయర్ల స్లాట్?లు 31. 70 మంది తర్వాత యాక్సిలరేటెడ్ పద్ధతిలో మిగిలిన ఆటగాళ్ల వేలం వేగంగా జరుగునుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉండగా,0 చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ.43.4 కోట్లు ఉన్నాయి.




# 12న విడుదల కానున్న బాలయ్య అఖండ-2



నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2' విడుదలకు అడ్డంకులు తొలగిపోయినట్లు తెలుస్తోంది. ఆర్థికపరమైన కారణాలతో వాయిదా పడిన ఈ సినిమాను డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ పరిణామం రెండు చిన్న సినిమాలను ఇబ్బందుల్లోకి నెట్టింది. వివరాల్లోకి వెళితే, 'అఖండ 2' చిత్రాన్ని తొలుత డిసెంబర్ 5న విడుదల చేయాలని భావించారు. కానీ, చివరి నిమిషంలో తలెత్తిన ఫైనాన్షియల్ సమస్యల వల్ల సినిమా వాయిదా పడింది. తాజాగా ఆ సమస్యలన్నీ పరిష్కారమవడంతో, మరో మూడు రోజుల్లోనే చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావాలని చిత్ర యూనిట్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, 'అఖండ 2' డిసెంబర్ 5న విడుదల కాబోతోందని ముందు ప్రకటించడంతో... 'మోగ్లీ 2025', 'ఈషా' అనే రెండు చిన్న చిత్రాలు డిసెంబర్ 12న తమ సినిమాలను విడుదల చేసేందుకు ప్రణాళికలు రచించుకున్నాయి. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను కూడా ప్రారంభించాయి. ఇప్పుడు అనూహ్యంగా బాలయ్య సినిమా అదే తేదీకి వస్తుండటంతో, ఈ రెండు చిత్రాల నిర్మాతలు పునరాలోచనలో పడ్డారు. భారీ అంచనాలున్న 'అఖండ 2'తో పోటీ పడటం కష్టమని భావిస్తున్న వారు, తమ సినిమాలను వాయిదా వేసుకొని కొత్త తేదీలను ప్రకటించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.


# 13 గంటలు పని చేస్తా: కృతిశెట్టి



యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు. తాను నటించిన కొత్త తమిళ చిత్రం 'వా వాతియార్' ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. "సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది" అని ఆమె వివరించారు. తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, "నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం" అని కృతి పేర్కొన్నారు. పని గంటల విషయంలో నటీనటులు, దర్శక నిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. "ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం" అని తెలిపారు.




# 'పడయప్ప 2'పై సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రకటన..



సూపర్ స్టార్ రజినీకాంత్ తన అభిమానులకు ఓ అదిరిపోయే శుభవార్త చెప్పారు. తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పడయప్ప' (తెలుగులో 'నరసింహ') చిత్రానికి సీక్వెల్ రాబోతోందని సంకేతమిచ్చారు. ఈ సీక్వెల్ కోసం కథా చర్చలు జరుగుతున్నాయని, అంతా అనుకున్నట్లు జరిగితే అభిమానులకు మరోసారి పండగలాంటి సినిమా అందిస్తానని స్పష్టం చేశారు. డిసెంబర్ 12న తన 75వ పుట్టిన రోజు సందర్భంగా 'పడయప్ప' సినిమాను రీ-రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ది రిటర్న్ ఆఫ్ పడయప్ప' పేరుతో విడుదల చేసిన ఓ వీడియోలో రజనీ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇటీవల '2.0', 'జైలర్ 2' వంటి సీక్వెల్స్ వస్తున్నాయి. అలాంటప్పుడు 'పడయప్ప'కు రెండో భాగం ఎందుకు చేయకూడదని అనిపించింది" అని ఆయన తెలిపారు.

"తొలి భాగంలో నీలాంబరి (రమ్యకృష్ణ) వచ్చే జన్మలోనైనా పగ తీర్చుకుంటానని చెబుతుంది. అందుకే 'నీలాంబరి - పడయప్ప 2' అనే టైటిల్‌తో కథపై చర్చిస్తున్నాం. సినిమా బాగా వస్తే, అభిమానులకు మరో పండగే" అని ఆయన వివరించారు. ఈ చిత్రానికి అసలు నిర్మాతను, కథ అందించింది కూడా తానేనని రజనీ ఈ వీడియోలో వెల్లడించారు.

'పడయప్ప' అనే టైటిల్ కూడా తనే సూచించానని రజనీకాంత్ తెలిపారు. "నేను ఆ టైటిల్ చెప్పగానే దర్శకుడు కేఎస్ రవికుమార్ ఆశ్చర్యపోయారు. ఈ పదం ఎంతోగా అనిపిస్తోందని అన్నారు. కానీ, ఆ టైటిల్‌లో ఒక వైబ్రేషన్ ఉందని చెప్పి ఒప్పించాను" అని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రకటనతో 'నరసింహ' సీక్వెల్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**